ANN తెలుగు

Follow: @ANNTELUGU

20-11-2024

మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 307 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/9316 WWW.EPAPER.MAHAADAILY.COM

అమెరికా 2 ఇండియా

16 గంటలు కాదు అరగంట ప్రయాణం..

జూబ్లిహిల్స్ నుండి కూకట్ పల్లి వెళ్ళినట్లు, బంజారాహిల్స్ నుండి సికింద్రాబాద్ వెళ్ళినట్లు..

హైదరాబాద్ టు అమెరికా జస్ట్ థర్టీ మినిట్స్

ఎలన్ మస్క్ రాకెట్ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే

ఎయిర్ లైన్లు మూసుకోవాల్సిందే..

ఈ ఇంపాజిబుల్ జర్నీ ఎలాగంటే

ప్రత్యేక కథనం 4లో

జాతీయం

ఢిల్లీని ఇంకా రాజధానిగా కొనసాగించాలా..?

- ప్రమాదకర స్థాయిలో గాలి కాలుష్యం
- శశిథరూర్ పోస్ట్ వైరల్



02

అంతర్జాతీయం

అక్రమ వలసలపై తగ్గేదేలే..

- అవసరమైతే ఆ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ విధిస్తాం
- డొనాల్డ్ ట్రంప్



02

రాష్ట్రీయం

మార్పు మొదలైంది

- మిస్సింగ్ కేసుల పురోగతిపై పవన్ ప్రశంసలు
- హోం మంత్రి అనితకు అభినందనలు

02



దేశం చూపు మహారాష్ట్ర వైపు

నేడే ప్రజాతీర్పు

మహా: మహారాష్ట్రలో నేడు పోలింగ్ జరగనున్నది. ఇందుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనున్నది.

మిగతా 7లో

ఆ ఆర్థిక నేరగాళ్లను భారత్‌కు అప్పగించండి..

బ్రిటన్‌ను కోరిన ప్రధాని మోదీ

మహా. జాతీయం: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రస్తుతం ఆయన బ్రెజిల్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. బ్రెజిల్ రాజధాని రియో డి జెనీరో వేదికగా సోమవారం ప్రారంభమైన జీ20 దేశాల శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా పలు దేశాధినేతలతో మోదీ వరుసగా భేటీ అవుతున్నారు.

మిగతా 7లో

బంగారం ధరలు

24 క్యారెట్	77,070
22 క్యారెట్	70,650
సిల్వర్ (కేజీ)	91,500

స్టాక్ మార్కెట్

సెన్సెక్స్	77,578.38
నిఫ్టీ	23,518.50

ఈరోజు చికెన్ ధరలు

1 కేజీ రిటైల్ ధర

చికెన్	స్కిన్ లెస్	బోన్ లెస్
180	210	230

హోల్ సేల్ ధర

చికెన్	స్కిన్ లెస్	బోన్ లెస్
160	200	210

ఈరోజు గుడ్డు ధరలు

ఎన్ఈసీసీ గుడ్డు ధర

1 పీస్	ట్రే
5.50	165

హోల్ సేల్ గుడ్డు ధర

1 పీస్	ట్రే
5.50	165

రిటైల్ గుడ్డు ధర

1 పీస్	ట్రే
5.83	174.9

కేసీఆర్..

దమ్ముంటే కాసోక్కా

వరంగల్ గడ్డ మీద నుండి శపథం చేస్తున్నా

ఇగ కేసీఆర్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనియ్య

నీ కుట్రలు.. కుతంత్రాలు.. ఉపాయం ఉబలాటం అన్నీ తెలుసు

ఒకరోజు ముందో..వెనుకో కుట్రదారులందరినీ ఊచలు లెక్కబెట్టిస్తా

నిన్ను తొక్కుకుంటూ ఈ సీట్లోకి వచ్చిన.. అసెంబ్లీలో చర్చకు రా

కేసీఆర్ కుటుంబం ఉద్యోగాలు పోయినందుకే 50వేల ఉద్యోగాలొచ్చినయి

నాలుగేళ్ళు కడుపుకట్టుకుని.. మీ కోసం పనిచేస్తా

తెలంగాణలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

18వేల కోట్ల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించాం

వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేస్తాం

వరంగల్ ప్రజాప్రతినిధుల కృషి వల్లే రూ.6వేల కోట్లు నిధులు

వరంగల్ అభివృద్ధి చేస్తే సగం తెలంగాణ అభివృద్ధి జరిగినట్టే.

అందుకే నగరం అభివృద్ధి జరిగే వరకూ నిద్రపోను.

కిషన్ రెడ్డీ.. నువ్వు మోడీ గులాం... నీకు తెలంగాణలో ఉండే అర్హత లేదు

కేసీఆర్ ఫుల్ కు.. హాఫ్ కు బ్రాండ్ అంబాసిడర్

వరంగల్ వేదికగా నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

> కేసీఆర్ దమ్ముంటే కాస్కో. ఈ వరంగల్ గడ్డమీద నుండి చెబుతున్న. కేసీఆర్ అనే మొక్కను ఇగ తెలంగాణలో మొలకెత్తనియ్య. ఇక్కడి నుండే పోరాటం మొదలుపెట్టిన . నిన్ను ఓడిస్తా అన్న ఓడించిన. నీకు పార్లమెంట్ లో గుండుసున్నా తెప్పిస్తా అన్న ..తెప్పించిన. చూద్దాం మా కార్యకర్తల పౌరుషమో. నీ కుట్రలు.. కుతంత్రాలో అంటూ ఓరుగల్లు వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్‌లోని ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ తొలి సభ నిర్వహించారు.
>
> - మహా, వరంగల్

వరంగల్ సభ సూపర్ హిట్

03

వరంగల్‌ను తీర్చిదిద్దుతాం

వరంగల్‌ను హైదరాబాద్‌కు పోటీ నగరంగా తీర్చుదిద్దుతున్నాం. అందుకే వరంగల్‌కు రూ.5,500 కోట్ల నిధులు మంజూరు చేశాం. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ఖమ్మం కంటే వరంగల్‌పైనే ఎక్కువ ఫోకస్ పెట్టి అభివృద్ధి చేస్తున్నారు. వరంగల్ అభివృద్ధి చేస్తే సగం తెలంగాణ అభివృద్ధి జరిగినట్టే. అందుకే నగరం అభివృద్ధి జరిగే వరకూ నిద్రపోను. వరంగల్, కొత్తగూడెం, రామగుండంకు ఎయిర్‌పోర్ట్‌లు రావాల్సి ఉంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్నాం" అని చెప్పారు.

కంగనా రనౌత్‌పై భట్టి సీరియస్

ఇందిరాగాంధీపై తప్పుడు ప్రచారం సహించం

- చరిత్రను వక్రీకరించొద్దు
- దేశ సుస్థిరతకు పోరాడిన ఉక్కుమహిళ ఇందిర
- ఇందిర స్ఫూర్తితో అందరికీ సమాన అవకాశాలు
- దేశం తెలంగాణ వైపు చూసేలా కులగణన



02

హైదరాబాద్‌లో మరో రియల్ ఎస్టేట్ మోసం

- సినీ ప్రముఖులతో ప్రకటనలు, అమాయకులకు గాలం
- సువర్ణభూమి దగా

వివరాలు 2లో

పది వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఔట్

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు!

కేసీఆర్ తెచ్చిన జీవో 16ను కొట్టివేసిన హైకోర్టు

ఈ జీవో రద్దుచేయాలని పోరాడిన నిరుద్యోగ జేఏసి

హైకోర్టు తీర్పు అమలుచేస్తే భారీగా ఉద్యోగ ఖాళీలు

02

హైదరాబాద్‌లో మరో రియల్ ఎస్టేట్ మోసం

సినీ ప్రముఖులతో ప్రకటనలు, అమాయకులకు గాలం.. సువర్ణభూమి దగా

హైదరాబాద్, మహా: ఈ మధ్య కాలంలో సినీ ప్రముఖులతో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రకటనలు ఇప్పించి కస్టమర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. సొంతిల్లు కట్టుకోవాలనే ఆశతో రూపాయి రూపాయి కూడబెట్టిన సగటు మధ్యతరగతి వ్యక్తి.. ఆ ప్రకటనలు చూసి వెంచర్లలో స్థలాలు కొంటున్నారు. అయితే ఇదే అదనుగా కొందరు రియల్ ఎస్టేట్ మోసాలకు పాల్పడుతున్నారు. సాధారణ ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి ఆ తర్వాత మొహం చాటేస్తున్నారు. తాజాగా హైదరాబాద్ నగరంలో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడితో లాభాలు పంచుతామంటూ ఓ రియల్ ఎస్టేట్ సంస్థ మోసానికి తెర తీసింది. ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి ఆ తర్వాత చేతులెత్తిసింది. దీంతో మోసపోయిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు నగర సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం బాధితులు వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌శర్మ, కల్పన మీడియాతో మాట్లాడారు. సువర్ణభూమి ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ ఎండీ శ్రీధర్, డైరెక్టర్ దీప్తి తమ వద్ద డబ్బు వసూలు చేసి మోసం చేసినట్లు ఆరోపించారు. వివిధ ప్రాంతాల్లోని వెంచర్లపై పెట్టుబడి పెడితే మంచి రాబడి ఉంటుందని నమ్మించారని వాపోయారు. బైబ్యాక్ ఇన్వెస్ట్‌మెంట్ పేరిట రూ.30 లక్షల నుంచి రూ.కోటి వరకు వసూలు చేశారని సీసీఎస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెట్టుబడి పెట్టిన ఏడాదిన్నర తర్వాత 24 శాతం అధికంగా చెల్లిస్తామని సంస్థ ఎండీ శ్రీధర్ తమకు హామీ ఇచ్చారని వెల్లడించారు. వారు చెప్పిన సమయం ముగిసినా తమకు చెల్లించాల్సిన డబ్బు చెల్లించకుండా వారి ఆఫీసుల చుట్టూ తిరిగేలా చేశారని వాపోయారు. తమకు లాభాలు ఏం వద్దని.. చెల్లించిన అసలు నగదు ఇవ్వాలని అడిగితే అసభ్యపదజాలంతో ఇష్టం వచ్చినట్లు దూషిస్తున్నారని వాపోయారు. తమపై దాడి కూడా చేసేందుకు సిద్ధమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు డిమాండ్ చేయటంతో తమకు చెల్లని చెక్కులిచ్చి మూడేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సినీ ప్రముఖులతో టీవీలు, పేపర్లలో ప్రకటనలు ఇప్పించటంతో వాటిని చూసి తాము మోసపోయినట్లు తెలిపారు. తమను మోసం చేసిన రియల్ ఎస్టేట్ సంస్థ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చర్చకు సిద్ధం.. టైం చెప్పండి

సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ ఈటల సవాల్

లాక్కోవడం, కూల్చడమే రేవంత్ పాలన

పోలీసులతో రాజ్యమేలాలనుకుంటే ప్రజలు సహించరు

హైదరాబాద్, మహా : కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనక్కు వెళ్ళిందని, పథకాల అమలులో ఊదర గొట్టడం తప్ప ఆచరణలో అమలైంది ఏమీ లేదని మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని చెబుతున్నారంటూ విమర్శించారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేసిందని, ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఫార్మాసిటీ రద్దు చేసి..రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారని పేర్కొంటూ ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఈటల విరుచుకుపడ్డారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనపై స్పందిస్తూ స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారని, అయినా పోలీసులతో ఆ గ్రామాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సమస్య లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే కాదని, ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారన్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ, రైతులు నక్సలైట్లు కాదని, మరొకరి భూములను వారు అదగడం లేదన్నారు. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం.. కానీ రేవంత్ లా ప్రజలను ఇంతగా ఎవరు హింసించలేదని, మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని విరుచుకుపడ్డారు. ఒక వైపు హైడ్రా కూల్చివేతలు, మరోవైపు లగచర్లలాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందని, దీన్ని భట్టి చూస్తే ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానం ఏమిటన్నది స్పష్టమవుతుందన్నారు. స్థాయిని మరిచిన రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి ప్రధానిపై ఇష్టారాజ్యంగా మాట్లాడారని మండిపడ్డ ఈటల ప్రజాక్షేత్రంలో ఒకలా ఢిల్లీ వెళ్లి మోడీని కలిసినప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు.

నిరుద్యోగ భృతి ఏమైంది?

నెలనెలా నాలుగు వేల రూపాయలు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైందని ఈటల ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికులకు ఇస్తామని చెప్పిన రెండు పెండింగ్ పీఆర్సీలు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. కడుపు నొప్పి లేస్తే టాబ్లెట్ దొరకదు కానీ కిరాణా కొట్టులో మాత్రం లిక్కర్ దొరుకుతుందని, కేవలం లిక్కర ఆదాయంతోనే రాష్ట్రాన్ని నడిపించాలని రేవంత్ భావిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా.. ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ మంత్రులే అంటున్నారన్న ఈటల సీఎం రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలని హితవు పలికారు.

కంగనా రనౌత్‌పై భట్టి సీరియస్

ఇందిరాగాంధీపై తప్పుడు ప్రచారం సహించం

హైదరాబాద్, మహా : ఎమర్జెన్సీ సినిమాపై తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. ఎమర్జెన్సీ సినిమాలో నటిస్తున్న కంగనా రనౌత్‌పై విమర్శలు చేశారు. 2025 జనవరిలో ఎమర్జెన్సీ సినిమా విడుదల కానుంది. దేశ చరిత్రపై అవగాహన లేని వారు కావాలని సినిమాలు చేస్తున్నారని కంగనా రనౌత్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి మల్లు భట్టి విక్రమార్క నివాళి అర్పించారు. అనంతరం పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించి లబ్ధి పొందాలని చూస్తున్న వారు ఇందిరా గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాదు. అందరు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు ఆమె తీసుకుందని ఉద్ఘాటించారు. దేశాన్ని గొప్ప అగ్రగామిగా నిలబెట్టేందుకు చాలా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. అనేక వర్గాలను ఒకే తాటిపై నడిపిన ఘనత ఇందిరా గాంధీది అని కొనియాడారు. దేశ సుస్థిరత కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన ఘనత ఉక్కు మహిళ ఇందిరా గాంధీది అని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ ఈ దేశంలో పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చాలా సంస్కరణలు తీసుకు వచ్చిందని గుర్తుచేశారు. ఆమె స్ఫూర్తితో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకోని వస్తామని ఉద్ఘాటించారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనతో కులగణన చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు. కులగణన దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలబడుతుందని అన్నారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా ఈ కులగణన ఉండబోతుందని చెప్పారు.

కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే

మాజీ సీఎం కేసీఆర్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇద్దరు ఒక్కటేనని భట్టి విక్రమార్క విమర్శించారు. లగచర్లలో అమాయక గిరిజనులను ఒక రాజకీయ పార్టీ రెచ్చగొట్టి కలెక్టర్ పైన దాడి చేయించారని ఆరోపించారు. ప్రజల దగ్గర నుంచి బీఆర్ఎస్ హయాంలో బలవంతంగా భూములు లాక్కున్నారని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.

ఢిల్లీని ఇంకా రాజధానిగా కొనసాగించాలా..?

శశిథరూర్ పోస్ట్ వైరల్

మహా, ఢిల్లీ: రాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీని రాజధాని నగరంగా కొనసాగించాలా..? అంటూ ప్రశ్నించారు. ఢిల్లీ ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరంగా నిలిచిందని థరూర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగినట్లు చెప్పారు. అత్యంత కాలుష్య నగరాల్లో రెండో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాతో పోలిస్తే.. ఢిల్లీలో ప్రమాదకర స్థాయి ఐదు రెట్లు అధికంగా ఉందన్నారు. అత్యంత కాలుష్య నగరాల్లో రెండో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాతో పోలిస్తే.. ఢిల్లీలో ప్రమాదకర స్థాయి ఐదు రెట్లు అధికంగా ఉందన్నారు. రాజధానిలో గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా.. కేంద్రం మాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నవంబర్ నుంచి జనవరి వరకూ ఈ నగరం నివాసానికి అనుకూలంగా ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా కాలంలోనూ ఇక్కడ జీవనం సాగించడం అంతంతమాత్రమేనన్నారు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా కొనసాగించాలా..? అంటూ శశిథరూర్ ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.

పది వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఔట్

హైదరాబాద్, మహా: తెలంగాణ హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేస్తూ గత కేసీఆర్ సర్కార్ తీసుకువచ్చిన జీవో 16ను కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ రాజ్యాంగ విరుద్ధమని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. 2014 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ వివిధ ప్రభుత్వ విభాగాల్లో కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజ్ అయ్యారు. దీన్ని వ్యతిరేకిస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై విచారణ నిర్వహించిన న్యాయస్థానం ప్రభుత్వం జారీ చేసిన జీవో 16ను కొట్టి వేసింది. రెగ్యులరైజ్ అయినవారిని తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు చెబుతున్నారు. అధికారులు మాత్రం కోర్టు ఆర్డర్ కాపీ వస్తేనే స్పష్టత వస్తుందని అంటున్నారు. దీంతో జీవో నంబర్ 16తో ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ అంశంపై రేవంత్ సర్కార్ ఎలాంటి వైఖరి తీసుకుంటుందనే అంశం ఉత్కంఠగా మారింది. అప్పీలుకు వెళ్తుందా? లేదా కోర్టు ఆదేశాలను అమలు చేస్తుందా? అన్న అంశంపై ఆయా ఉద్యోగుల్లో టెన్షన్ వ్యక్తం అవుతోంది. కేసీఆర్ సర్కార్ జీవో నంబర్ 16ను తీసుకువచ్చిన సమయంలో నిరుద్యోగ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ జీవో రాష్ట్రంలోని నిరుద్యోగుల పాలిట శాపమని ఫైర్ అయ్యింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా వేలాది మంది నిరుద్యోగులు నష్టపోతారని.. ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేసింది. దీన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించింది. ఈ జీవోపై సుధీర్ఘంగా విచారణ చేపట్టిన న్యాయస్థానం తాజాగా రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది.

రెండేళ్ళ క్రితం

జీవో 16 ద్వారా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు 2022 మార్చిలో నిర్ణయం తీసుకుని అన్ని శాఖల నుండి వివరాలు తీసుకుంది. సమాచారం ప్రకారం 11103 పోస్టులు కాంట్రాక్టు ఉద్యోగులతో క్రమబద్ధీకరించారు.

జీవో 16పై అభ్యంతరాలివే

కాంట్రాక్ట్ విధానంలో నియామకాలు జరిగే సమయంలో రిజర్వేషన్లను పాటించరు. అభ్యర్థుల సామర్థ్యాన్ని పరీక్షించడానికి నియమాక పరీక్షలను కూడా నిర్వహించరు. కాంట్రాక్ట్ నియామకాల్లో అవకతకవలు జరుగుతాయని.. అధికారులు, ప్రజా ప్రతినిధులు వారికి నచ్చిన వారికి కాంట్రాక్ట్ విధానంలో అవకాశం కల్పిస్తారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇలా కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని.. నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

మండుతున్న మణిపూర్

- **చల్లారని మంటలు**
- **ప్రభుత్వానికి మైతీల 24 గంటల డెడ్‌లైన్**
- **కర్ఫ్యూను సైతం లెక్క చేయని ఆందోళనకారులు**
- **జిరిజామ్‌లో మహిళలు, చిన్నారుల దారుణ హత్య**
- **కుకి మిలిటెంట్లు దారుణానికి పాల్పడినట్లు ఆరోపణ**

ఇంఫాల్, మహా : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతోంది. మరోసారి జాతుల మధ్య ఘర్షణలతో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. గతవారం జిరిబామ్ జిల్లాలో మైతీ వర్గానికి చెందిన ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులు సహా ఆరుగుర్ని అపహరించి.. అత్యంత పాశవికంగా హత్య చేశారు. వీరి శవాలు నదిలో గుర్తించారు. అయితే, దీని వెనుక కుకీ మిలిటెంట్ల హస్తం ఉన్నట్లు అనుమానించడంతో రాష్ట్రంలో అల్లర్లు తిరిగి రాజుకున్నాయి. హత్యాకాండకు నిరసనగా మైతీలు ఆందోళనలు చేపట్టారు. మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై దాడిచేసి, నిప్పంటించారు. సీఎం బీరేన్ సింగ్ నివాసానికీ నిప్పంటించే ప్రయత్నం చేశారు. ఈ పరిస్థితులు బీరెన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారాయి. మిత్రపక్షం ఎన్పీపీ సైతం మద్దతు ఉపసంహరించింది. ఈ క్రమంలో సీఎం బీరేంద్రసింగ్ మణిపూర్ పరిణామాలపై చర్చించడానికి సీఎం బీరేన్ సింగ్ సోమవారం సాయంత్రం మంత్రులు, ఎన్డీయే ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. శాంతి భద్రతలపై సమీక్షించిన ఈ భేటికి 11 మంది ఎమ్మెల్యేలు ఎలాంటి కారణాలు వెల్లడించకుండానే డుమ్మాకొట్టారు. మణిపూర్‌లో సాయుధ దళాల ప్రత్యేక అధికార చట్టాన్ని (ఎఎఫ్ఎస్ఎ) మళ్లీ అమలు చేయాల్సిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం సమీక్షించాలని, జిరిబామ్ హత్యలకు కారణమైన కుకీ మిలిటెంట్లకు వ్యతిరేకంగా వారం రోజుల్లోగా భారీ ఆపరేషన్ చేయాలని తీర్మానించారు. అయితే, ఈ హత్య కేసులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) కి అప్పగించాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యేలు.. జిరిబామ్ హత్యలకు కారణమైన కుకీ తీవ్రవాదులను చట్టవిరుద్ధమైన సంస్థ సభ్యులుగా ప్రకటించేందుకు అంగీకరించారు. పై తీర్మానాలను నిర్దిష్ట వ్యవధిలోగా అమలు చేయకుంటే ఎన్డీయే ఎమ్మెల్యేలంతా రాష్ట్రప్రజలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని సీఎం ఆఫీస్ విడుదల చేసిన తీర్మానం పేర్కొంది.

మార్పు మొదలైంది

ఏపీ, మహా: ఏపీ హోంమంత్రి అనిత, విజయవాడ సిటీ పోలీసులను ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'గత వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారు. ఇంత జరిగినా కూడా అప్పటి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. కానీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి మారింది. లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తున్నాం. హోంమంత్రి అనిత వంగలపూడి అనిత నేతృత్వంలో 18 మంది మహిళల మిస్సింగ్ కేసులను ఛేదించిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు, హోంమంత్రికి అభినందనలు. మహిళల భద్రతకు, వారి హక్కులను కాపాడే విషయంలో పోలీసులకు సీఎం చంద్రబాబు, నా మద్దతు ఉంటుంది. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది' అని పవన్ కల్యాణ్ ఆ పోస్టులో పేర్కొన్నారు. పవన్ పోస్ట్ పై స్పందించిన హోంమంత్రి అనిత ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

అక్రమ వలసలపై తగ్గేదేలే..

న్యూయార్క్, మహా: అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిని వెనక్కి పంపించేందుకు అవసరమైతే నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించేందుకూ సిద్ధమని డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇటీవలి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ట్రంప్.. వచ్చే జనవరి 20న ప్రెసిడెంట్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలోనే తన క్యాబినెట్ మినిస్టర్లను, సలహాదారులను ట్రంప్ ఎన్నుకుంటున్నారు. కీలక పోస్టుల్లో తనకు నమ్మకస్తులను, సమర్థులను నియమిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిని వెతికిపట్టుకుని వారి వారి దేశాలకు పంపించనున్నట్లు ట్రంప్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇందుకోసం అవసరమైతే బోర్డర్ సెక్యూరిటీ అంశంపై జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించేందుకూ సిద్ధమని వెల్లడించాయి. నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించి, సైనిక బలగాల సాయంతో మాస్ డిపోర్టేషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నాయి.

మెక్సికో బోర్డర్ వద్ద..

అమెరికాలోకి అక్రమ మార్గాల ద్వారా చేరుకుని, అధికారుల కళ్లుగప్పి దేశంలోనే ఉంటున్న వారిని పట్టుకుని వెనక్కి పంపించాలని ట్రంప్ నిర్ణయించారు. అదేసమయంలో మెక్సికో బోర్డర్ నుంచి అక్రమంగా అమెరికాలోకి అడుగుపెట్టే మార్గాలను మూసివేయనున్నట్లు తెలిపారు. బోర్డర్లలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి అక్రమ వలసలను అడ్డుకుంటామని పేర్కొన్నారు.



స్పెషల్ బ్యారక్‌లో ఉంచండి

ఇంటి భోజనానికి అనుమతివ్వండి

క్వాష్ పిటిషన్‌పై విచారణలో హైకోర్టు కీలక ఆదేశాలు

పట్నం నరేందర్‌రెడ్డికి స్వల్ప ఊరట..

హైదరాబాద్, మహా: వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి కేసు ఘటనలో అరెస్ట్ అయి ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. నరేందర్ రెడ్డికి చర్లపల్లి జైలులో స్పెషల్ బ్యారక్ ఇవ్వాలని, ఇంటి భోజనం అనుమతించాలని చర్లపల్లి జైలు సూపరింటెండెంట్‌ను న్యాయస్థానం ఆదేశించింది.

లగచర్లకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ..

ఇక లగచర్లలో పలువురు రైతులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇప్పటికీ అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు గ్రామాల్లోకి వచ్చి ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో లగచర్ల ఘటనలో ప్రస్తుత పరిస్థితులను తెలుసుకునేందుకు.. ఘటనకు సంబంధించి అసలు వాస్తవాలు తెలుసుకునేందుకు మహిళా సంఘాల జేఏసీ నేతలు లగచర్లకు బయల్దేరారు. అయితే పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై మహిళా సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తమతో పాటుగా పోలీసులను కూడా రావాలని కోరినా.. వినిపించుకోవటం లేదని, మమ్మల్ని కూడా అనుమతించటంలేదని మండిపడ్డారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ చేసేందుకు వెళ్తున్న మమ్మల్ని ఆపాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. పోలీసులు మహిళలపై దౌర్జన్యాలు, లైంగిక వేధింపులకు పాల్పడకపోతే తమను అక్కడకు వెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. పోలీసులు, ప్రభుత్వ తీరుపై తమకు అనుమానంగా ఉందని మహిళా సంఘాల నేతలు వ్యాఖ్యానించారు.

అధికారులు తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, మహా: అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. శంభునికుంట, వెంకరమణ కాలనీ, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మారావు నగర్ సరిహద్దు ప్రాంతాలను పరిశీలించిన రంగనాథ్ అక్కడి స్థానికులతో మాట్లాడారు. స్థానికంగా భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికులు కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు తమకు అందాయని తెలిపారు. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడం వల్ల ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తామన్నారు. సర్వే రిపోర్ట్ ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి 3 నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తామన్నారు. రోడ్లు, పార్కులు ఆక్రమణకు గురైనట్లు కంప్లైంట్లు : "పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడినట్లుగా కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. రోడ్లు, పార్కులు కబ్జాకు గురైనట్లు కంప్లైంట్లు వచ్చాయి. విచారణ చేసి అవి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది" అని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

ANN తెలుగు

మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ | 20-11-2024 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM



కేసీఆర్..

దమ్ముంటే కాస్కో

వరంగల్ గడ్డ మీద నుండి శపథం చేస్తున్నా

వరంగల్, మహా: కేసీఆర్ దమ్ముంటే కాస్కో. ఈ వరంగల్ గడ్డమీద నుండి చెబుతున్న. కేసీఆర్ అనే మొక్కను ఇగ తెలంగాణలో మొలకెత్తనియ్య. ఇక్కడి నుండే పోరాటం మొదలుపెట్టిన . నిన్ను ఓడిస్తా అన్న ఓడించిన. నీకు పార్లమెంట్ లో గుండుసున్నా తెప్పిస్తా అన్న ..తెప్పించిన. చూద్దాం మా కార్యకర్తల పౌరుషమో. నీ కుట్రలు.. కుతంత్రాలో అంటూ ఓరుగల్లు వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం ప్రజా పాలనప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్‌లోని ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలనప్రజా విజయోత్సవ తొలి సభ నిర్వహించారు.

ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం. తెలంగాణలో కేసీఆర్ తాగుబోతుల సంఘాన్ని తయారు చేశారు. ఫుల్, ఆఫ్‌కు కేసీఆర్ బ్రాండ్ అంబాసిడర్. ప్రజలను మత్తుకు బానిసలుగా చేసి అధికారం చెలాయించారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిల్గారంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారు. అచ్చోసిన ఆంబోతుల్లా వారు ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. నా ఆఖరి రక్తపు బొట్టు వరకూ ప్రజల కోసం పనిచేస్తా. తెలంగాణలో కేసీఆర్ మొక్కను మళ్లీ మొలవనివ్వను. దమ్ముంటే అసెంబ్లీకి రా.. చర్చిద్దాం అని సవాల్ విసిరారు.

మహిళలను కోటీశ్వరులను చేస్తాం

తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు.

కిషన్ రెడ్డీ.. కాళ్ళల్లో కట్టెపెట్టొద్దు

హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రెంట్ డెవలప్ మెంట్ చేస్తుంటే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని.. అడ్డమైన ఆరోపణలు చేస్తున్నారంటూ సీఎం మండిపడ్డారు. అదే గుజరాత్ రాష్ట్రంలో సబర్మతి రివర్ ఫ్రెంట్ డెవలప్ మెంట్ చేస్తే పొగడ్తలు కురిపిస్తున్నారని.. మోదీకి గులాంగిరీ చేయటానికి సిగ్గుండాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. కిషన్ రెడ్డి అంటే నిన్నామొన్నటి వరకు గౌరవం ఉండేదని.. ఇప్పుడు మర్యాద తీసుకోవటం కోల్పోయాడు అంటూ చురకలు అంటించారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రం వచ్చిందంటేనే సోనియాగాంధీ దయ వల్ల అని.. ఇవాళ స్వేచ్ఛగా సభ పెట్టుకున్నాం అంటే అది సోనియా వల్లే అన్నారు రేవంత్ రెడ్డి. అలాంటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచిన మోదీకి గులాంగిరీ చేయటానికి మనస్సు ఎలా వచ్చిందంటూ కిషన్ రెడ్డిని ప్రశ్నించారాయన. తెలంగాణ ద్రోహి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. అలాంటి మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గులాంగిరీ చేస్తారంట. ఆయనకు తెలంగాణలో ఉండే అర్హత లేదు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అందుకే ఆమె కాళ్లు కడిగి నెత్తిన పోసుకున్నా తప్పులేదు. కాళోజీ కళాక్షేత్రం పదేళ్లైనా మీరెందుకు పూర్తిచేయలేదు. తెలంగాణ భావాన్ని విశ్వవ్యాప్తం చేసిన వ్యక్తి కాళోజీ నారాయణరావు. అందుకే కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశాం. మీరు అభివృద్ధి చేసేవాళ్ల కాళ్లలో కట్టె పెట్టొద్దు. అలా చేస్తే వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు.

తండ్రీ కొడుకుల ఉద్యోగాలు పోతే..

తండ్రి కొడుకుల ఉద్యోగాలు ఊడగొడితే రాష్ట్రంలోని 50వేలకు పైగా నిరుద్యోగులకు పదిమాసాల్లో ఉద్యోగాలు వచ్చాయని సీఎం అన్నారు. కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ పదేండ్లలో చేయని అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. కాగా, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. హామీ ఇచ్చినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసింది. అయితే, కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరు రైతులకు ఇప్పటికీ రూ.2 లక్షల రుణమాఫీ కాలేదు. ఈ క్రమంలోనే మిగిలిన రైతులకు త్వరలోనే రుణమాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

వరంగల్ సభ సూపర్ హిట్

పొంగులేటి పై ప్రశంసల జల్లు

రాక్షసుడిని ఓడించిన ధీర యశస్వినిరెడ్డి
మహిళానేతలు సీతక్క, సురేఖ, కావ్యపై ప్రశంసలు
ఓరుగల్లు ప్రగతికి సీఎం దిశానిర్దేశం
ఎయిర్ పోర్టులతో కొత్త ఊపు
వరంగల్, ఆదిలాబాద్, రామగుండం, కొత్తగూడెం ఎయిర్ పోర్టులపై స్పష్టత
కాళోజీ కళాక్షేత్ర ఘనత నాయిని రాజేందర్ రెడ్డిదే
భారీగా హాజరైన జనం

వరంగల్, మహా: ప్రజాపాలన విజయోత్సవ తొలి సభ సూపర్ హిట్ అయింది. ఓరుగల్లు జనజాతరను తలపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా రాష్ట్ర మంత్రివర్గ ప్రముఖులు హాజరైన ఈ సభ కాంగ్రెస్ లో కొత్త జోష్ తీసుకొచ్చింది. ఓరుగల్లు ప్రగతికి దిశానిర్దేశం చేయడంతో పాటు ఒకేరోజు రూ.6వేల కోట్ల విలువైన పనులు చేపట్టి ఓరుగల్లు నుదుట ప్రగతి సింధూరం దిద్దారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ ను ఏర్పాటుచేసి తీరుతామని, పారిశ్రామికంగా జాతీయస్థాయిలో హైదరాబాద్ కు ధీటుగా నగరాన్ని తయారుచేస్తామని ప్రకటించారు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన పట్టుదల వల్ల ఒకేసారి నగరానికి భారీ నిధులు కేటాయించానని, జిల్లాలో సీతక్క, కొండాసురేఖ, కడియం శ్రీహరితో పాటు హేమా హేమీలైన ప్రజాప్రతినిధులు ఉన్నారన్నారు. కాళోజీ కళాక్షేత్రానికి నాయిని రాజేందర్ రెడ్డి పట్టుబట్టి రూ.45కోట్లు విడుదల చేయించుకుని పూర్తి చేయించుకున్నారన్నారు. సభకు పెద్ద ఎత్తున జనం హాజరుకావడం, ముఖ్యమంత్రి ఆకట్టుకునే రీతిలో ప్రసంగించడంతో నేతల ముఖాల్లో సంతోషం కనిపించింది. చేసిన పనులు చెబుతూనే విపక్షాల విమర్శలను ఆలోచింపజేసే రీతిలో తిప్పికొట్టారు. ప్రగతిపై చర్చకు తెరతీశారు. అటు ఓరుగల్లు, ఉత్తర తెలంగాణ ప్రగతిపై కొత్త ఆశలు కలిగించడంలో సీఎం సక్సెస్ అయ్యారు.

రాహుల్‌ను చూసి బుద్ధి తెచ్చుకో

కేసీఆర్‌పై రేవంత్ ఫైర్

రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలి. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడవా? అధికారం ఇస్తే దోచుకోవటం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో దాచుకోవటం. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావటం లేదు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదు. మూడుసార్లు అధికారం దక్కపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజల కోసం సూచనలు ఎందుకు చేయట్లేదు అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.



మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | సంపాదకీయం | EDITORIAL | బుధవారం, హైదరాబాద్ | 20-11-2024

ANN తెలుగు

అమెరికా 2 ఇండియా

16 గంటలు కాదు అరగంట ప్రయాణం..

జూబ్లిహిల్స్ నుండి కూకట్ పల్లి వెళ్ళినట్లు, బంజారాహిల్స్ నుండి సికింద్రాబాద్ వెళ్ళినట్లు..

హైదరాబాద్ టు అమెరికా జస్ట్ థర్టీ మినిట్స్

ఎలన్ మస్క్ రాకెట్ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే ఎయిర్ లైన్లు మూసుకోవాల్సిందే..

ఈ ఇంపాజిబుల్ జర్నీ ఎలాగంటే

జస్ట్.. ఇంతే

అమెరికా టు ఇండియా
30 నిమిషాలే జర్నీ

లాస్‌ఏంజెల్స్ టు టొరంటో
24 మినిట్స్

ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో
30 నిమిషాలు

న్యూయార్క్ టు షాంఘై, హాంకాంగ్
39 మినిట్స్

ఎలన్ మస్క్. అసాధ్యాలు సుసాధ్యం చేయడం కొట్టిన పిండి. మస్క్ అన్నాడంటే.. చేస్తాడంతే అని ఇండియా, అమెరికానే కాదు ప్రపంచంలోని చాలా మంది నమ్ముతన్నారు. మస్క్ తొందరపడి ఏదీ అనడు. అన్నాడంటే చేసి తీరుతాడు. ట్రంప్ సక్సెస్ లో మస్క్ రోల్ గురించి ఎంత చెప్పినా తక్కవే. గత ఎన్నికల్లో ట్రంప్ ఓటమిలో కీరోల్ పోషించిన ట్విట్టర్ ను పట్టుబట్టి ఆ జుట్టును తన చేతిలోకి ఎలా తీసుకున్నాడో చూశాం. మీడియా అంటే నోటిని డ్రైనేజీలా మార్చుకుని దూషించే ట్రంప్ కూడా ఈసారి తన విజయంలో మీడియా పాత్ర ఉందని చెప్పేశాడు. ఇపుడు మస్క్ దిమ్మతిరిగే ప్లాన్ ఇంపాజిబుల్ లాగా కనిపించినా పాజిబులే అంటున్నారు నిపుణులు.

ఎర్త్ టు ఎర్త్ స్టార్‌షిప్ రాకెట్

ఇది ఎర్త్ టు ఎర్త్ స్టార్‌షిప్ రాకెట్. దాదాపు 395 అడుగుల పొడవు ఉంటుంది. స్టార్‌షిప్ రాకెట్‌లో వెయ్యిమంది ప్రయాణించవచ్చు. భూ కక్ష్య దాకా వెళ్లి, తర్వాత గమ్యస్థానం చేరుతుంది. దీంతో నిమిషాల్లో ప్రయాణం పూర్తవుతుంది. సాధారణంగా ఢిల్లీ నుంచి అమెరికాలోని న్యూయార్క్ నగరానికి విమానం ద్వారా చేరుకోవాలంటే కనీసం 16 గంటల సమయం పడుతుంది. కానీ ఇప్పుడు ఎలన్ మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ రాకెట్ టెక్నాలజీతో ఈ ప్రయాణ వ్యవధి 30 నిమిషాలకు తగ్గిపోతుంది. వినడానికే ఆశ్చర్యంగా ఉంది కదూ. కానీ ఇది సాధ్యమే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై పనులు జరుగుతున్నాయి. మరి కొన్నేళ్లలో ఇది ప్రజలకు అందుబాటులోకి రానుందని చెబుతున్నారు. భవిష్యత్తులో అదే గనుక జరిగితే...అన్ని ఎయిర్‌లైన్స్ మూతపడే అవకాశం ఉంది లేదా గట్టి పోటీని ఎదుర్కొనే అవకాశం ఉంది.

ఇక ఎయిర్ లైన్లు మూసుకోవడమే

అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలిచాక.. ఆయన సన్నిహితుడు ఎలన్ మస్క్ నూతనోత్సాహంతో కనిపిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వంలో కీలక పదవిని ఆయనకోసం కేటాయించారు. రాజకీయాల్లో క్రీయాశీలకంగా ఉంటూనే, మస్క్ ఇప్పుడు మరో సంచలన ప్రకటన చేశారు. అంతర్జాతీయ ప్రయాణ రంగంలో ఒక విప్లవాత్మక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఎలన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. అదే స్టార్ షిప్ రాకెట్. దీని సాయంతో ప్రయాణికులు.. ప్రపంచంలోని ఏ దేశానికైనా 30 నుంచి 40 నిమిషాల్లోపు చేరుకోవచ్చు. ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే ఫ్యూచర్‌లో ట్రావెలింగ్ రూపం మారిపోతుంది. బంజారాహిల్స్ నుండి ఎల్బీనగర్ వెళ్ళినట్లు హైదరాబాద్ నుండి అమెరికా వెళ్ళిపోవొచ్చు.

మూడో ప్రపంచ యుద్ధం తప్పదా?

అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ వెళ్లబోతూ వెళ్లబోతూ.. ఆఖరి చిచ్చు రగిల్చారు. ఈ ఒక్క డెసిషన్ ప్రపంచాన్ని బూడిద చేస్తుందా..? ఆగుతుందనకున్న యుద్ధం అంతానికి దారితీస్తుందా..? తాజా ఆందోళనకర పరిస్థితులన్నీ చూస్తుంటే ప్రపంచ యుద్ధం తప్పదన్నట్లే కనిపిస్తున్నాయి. మరికొద్దిరోజుల్లో గద్దె దిగబోతున్న జో బైడెన్ తీసుకున్న ఒక్క నిర్ణయం వరల్డ్ వార్ ఆందోళనను మరింత పెంచింది. ఒక వైపు ట్రంప్ యుద్ధాలను ఆపుతానంటూ అమెరికా ఎన్నికల్లో గెలిస్తే.. జో బైడెన్ మాత్రం దానికి భిన్నంగా నిర్ణయం తీసుకుని ప్రపంచం నెత్తిన కుంపటి పెట్టాడు. ఎప్పటి నుండో అదిమి పెట్టిన ఆఖరి అస్త్రాన్ని సెండ్ ఆఫ్ బహుమతిగా ఉక్రెయిన్‌కు ఇచ్చి, పెద్ద బాంబ్ పేల్చారు. మీడియా కథనాల్లో ఉక్రెయిన్‌కు అనుమతి వచ్చిందంటూ చాలా మంది మాట్లాడుతున్నారనీ.. కానీ, కేవలం మాటలతో దెబ్బలు తగలవు. ఇకపై, రాకెట్లే మాట్లాడతాయి అంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మరో పెద్ద బాంబ్ పేల్చారు. కొద్దిరోజుల్లో అధికార పీఠం దిగబోతున్న సమయంలో ప్రపంచానికి బైడెన్ షాక్ ఇచ్చారు. అమెరికా పంపించిన కీలకమైన ఆయుధాలను స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చని ఉక్రెయిన్‌కు అనుమతి ఇచ్చారు. నిన్నటి వరకూ ఈ ఆయుధాలను ఉక్రెయిన్ భూభాగంలోకి చొచ్చుకొచ్చే రష్యా దళాలపై దాడికి మాత్రమే వినియోగించాలి. కానీ, ఇప్పుడు డైరెక్ట్‌గా రష్యా లోపల దాడి చేయడానికి బైడెన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎప్పటి నుండో వస్తున్న రష్యా బెదిరింపులను పక్కనపెట్టి మరీ బైడెన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనితో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఆఖరి అంకం మొదలయ్యే అవకాశం కనబడుతోంది. ఇప్పుడు అమెరికా ఇచ్చిన లాంగ్ రేంజ్ మిస్సైల్స్‌ను రష్యా లోపల దాడి చేయడానికి ఉక్రెయిన్ ఉపయోగించనుంది. ఈ అవకాశం కోసం ఉక్రెయిన్ ఎప్పటి నుండో అమెరికాను బతిమాలుతోంది. కాగా, అధికారం నుండి దిగుతున్న బైడెన్ దీనికి మొదటిసారి అనుమతి ఇచ్చారు. పశ్చిమ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఉక్రేనియన్ దళాలతో యుద్ధం చేయడానికి ఇటీవల ఉత్తర కొరియా 11 వేల మంది సైనికుల్ని పంపగా.. ఈ చర్యకు వ్యతిరేకంగా అమెరికా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితేఈ అడుగు అమెరికా విధానంలో పెద్ద మార్పుకు సూచనగా ఉంది. డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత, ఉక్రెయిన్‌కు ఇచ్చే సహకారాన్ని పరిమితం చేస్తానని చెప్పారు. అలాగే, యుద్ధాన్ని కూడా ఆపడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే, దానికి భిన్నంగా బైడెన్ నిర్ణయం ఉంది. బైడెన్ అనుమతితో.. ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్ అని పిలిచే లాంగ్-రేంజ్ మిస్సైల్స్‌తో రష్యాలో దాడి చేయడానికి ఉక్రెయిన్ సిద్ధమయ్యింది. ఉక్రెయిన్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన ఖార్కివ్‌లో రష్యా సరిహద్దు దాడిని ప్రారంభించిన తర్వాత, అమెరికా అధ్యక్షుడు బైడెన్, రష్యాలో యుఎస్ ఇచ్చిన ఆయుధాల వాడకంపై పరిమితులను సడలిస్తూ వచ్చారు. ఖార్కివ్‌ను రక్షించడంలో భాగంగా.. హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్ హిమార్స్‌ను ఉపయోగించేందుకు ఉక్రెయిన్‌కు అనుమతి ఇచ్చారు.

ఈ రాకెట్లు దాదాపు 50 మైళ్ల పరిధిని ఛేదించే సామర్థ్యం గలవి. ఇవి సరిహద్దులో ఉన్న రష్యన్ దళాలపై నేరుగా దాడి చేయడానికి సహాయపడతాయి. అయితే, ఖార్కివ్ రక్షణ కోసం దాదాపు 190 మైళ్ల పరిధి ఉన్న లాంగ్ రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్‌ని ఉపయోగించడానికి అనుమతివ్వలేదు. తాజాగా దీన్ని కూడా అనుమతించడంపై రష్యా కన్నెర్ర చేస్తోంది. బైడెన్ తీసుకున్న ఈ నిర్ణయం యుద్ధ గమనాన్ని మారుస్తుందని అంతా ఆందోళన చెందుతున్నారు.సరిహద్దులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను ఉపయోగించడం వల్ల రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎప్పటి నుండో బెదిరిస్తున్నట్లు అణ్వాయుధ దాడి తప్పదేమో అనిపిస్తోంది. యునైటెడ్ స్టేట్స్, దాని సంకీర్ణ భాగస్వాములైన నాటోపై పుతిన్ ప్రతీకారం తీర్చుకునేలా ఈ చర్య ప్రేరేపిస్తుందని కొందరు యూఎస్ అధికారులు చెబుతున్నారు. ఈ ఆగస్టులో ఉక్రెయిన్ స్వాధీనం చేసుకున్న రష్యన్ భూభాగం మొత్తాన్ని తిరిగి స్వాధీనం చేసుకునే లక్ష్యంతో కుర్స్క్‌లోని ఉక్రేనియన్ స్థావరాలపై ఉత్తర కొరియా దళాలతో కలిపి, 50 వేల మంది సైనికులతో రష్యా సైన్యం భారీ దాడిని ప్రారంభించింది. ఇప్పుడు, బైడెన్ నిర్ణయంతో.. ఉక్రేనియన్లు ఆర్మీ టాక్టికల్ మిస్సైల్స్ ఉపయోగించి, రష్యా, ఉత్తర కొరియా దళాలున్న కీలకమైన సైనిక స్థావరాలు, లాజిస్టిక్స్ నోడ్‌లు, మందుగుండు గిడ్డంగులు, రష్యాలోని ఆయుధ సరఫరా మార్గాలపై దాడి చేసే అవకాశం కనిపిస్తోంది. ఉక్రెయిన్ కు లాంగ్-రేంజ్ టాక్టికల్ మిస్సైల్స్‌ను ఇస్తే పుతిన్ యుద్ధాన్ని మరింత తీవ్రం చేస్తారని కొంతమంది వైట్ హౌస్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

అమెరికా లాంగ్ రేంజ్ మిస్సైళ్లను అనుమతి ఇస్తే పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయని పుతిన్ ఇదివరకే వార్నింగ్ ఇచ్చారు. ఇప్పుడు, ఇదే హెచ్చరికను రష్యా చట్టసభ సభ్యులు చేస్తున్నారు. అమెరికా ఆయుధాలు రష్యాలోపల పడితే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని రష్యా చట్టసభ సభ్యులు మరియా బుటినా తాజాగా వెల్లడించారు. అయితే, "ట్రంప్ ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలా జరగకపోతే.. ఈ యుద్ధం కచ్చితంగా మూడవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించే ప్రమాదం ఉందని" చెప్పారు. మూడో ప్రపంచ యుద్ధం మొదలు కావడానికి ఇదొక పెద్ద అడుగంటూ రష్యన్లు హెచ్చరిస్తున్నారు. బైడెన్ రాజేసిన అగ్గిని ట్రంప్ ఆర్పేస్తారా? మూడో ప్రపంచయుద్ధం దిశగా పరిణామాలు క్షీణించకుండా నిర్ణయాలు తీసుకోగలరా? ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది.

రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com |
whatsapp-
7436939999

ANN తెలుగు

మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ | 20-11-2024 | జిల్లాల వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మంత్రి సీతక్కకు వినతి

ములుగు జిల్లా ప్రతినిధి, మహా : తెలంగాణ రాష్ట్రంలో గిరిజన శాఖలోని కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని ఆదివాసి, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, అజ్మీరా పూల్ సింగ్ నాయక్ లు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ధనసరి సీతక్కకు వినతి పత్రాన్ని అందజేశారు. గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై విధులు నిర్వహిస్తున్నవారిని గత పాలకులు మోసం చేశారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెయ్యి 8 వందల 4 కాంట్రాక్టు ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ గురుకులలో 4 వందల 91 మంది బోధనేతర ఉద్యోగులు, గిరిజన సహకార సంస్థలలో 94 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారని ఉద్యోగ భద్రత లేక ఇబ్బంది పడుతున్నారని మంత్రికి వివరించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పది సంవత్సరాలు, గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు కాలయాపన చేసి మోసం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ముఖ్యసలహాదారుడు పొదుగు శ్రీనాథ్, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య, కాంట్రాక్టు ఉపాధ్యాయులు అజ్మీరా మంజు నాయక్, బి.రాజు నాయక్, బి. బాలాజీ దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కువనిత ఇందిరా గాంధీ

■ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మహా: స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరు పొందారని, భారతదేశాన్ని సూపర్ పవర్‌గా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. వారి ఆశయాలను, ఆకాంక్షల కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్, క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లర్పించారు. ఆమె దేశానికి అందించిన సేవలను, కుటుంబ త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మహిళా శక్తికి, మహిళాలోకానికి ఇందిరాగాంధీ రోల్ మోడల్‌గా నిలిచారని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆనాడు పెట్టి భారతదేశ అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. దేశంలో గరిబీ హటావో నినాదంతో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈ ఐదేండ్లలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ పాలనను స్ఫూర్తిగా తీసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలియజేశారు. మహిళాశక్తిని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామన్నారు. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి కంకణబద్ధులై ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్ జాఫర్ అహ్మద్, నాయకులు బూర్ల శంకరయ్య, అల్చెట్టి నాగన్న, దాసరి ఆశన్న, మొహమ్మద్ రఫీక్, కిజర్ పాషా, కొండూరి రవి, శ్రీ రామ్, ఖలీం, ఎల్మ రామ్ రెడ్డి, తలా చౌష్, అశోక్, షాహిద్ అలీ, నూర్ ఖాన్, అన్నెల శంకర్, సత్యనారాయణ, రమాకాంత్, నదీమ్, సిరాజ్, మహిళా నాయకురాలు సోనియా మంథని, సరోజ, గంగామణి, అఫ్రోజా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలపై రైతులు దృష్టి సారించాలి

పాలేరు, నవంబర్ 19, మహా: ఖమ్మం జిల్లా రైతులందరూ ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి ఎం.వి. మధుసూదన్ కోరారు. మంగళవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో ఉద్యానఅధికారి అపర్ణతో కలిసి పలు ఉద్యానపంటలను పరిశీలించారు. ముందుగా కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న బొప్పాయి తోటను పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడారు. పంటల సాగుకు సంబంధించిన పలు సూచనలు చేశారు. యాజమాన్య పద్ధతులపై సూచనలు ఇచ్చారు. అలాగే కూసుమంచి గ్రామం, క్రిష్టపురం గ్రామ పరిధిలో కొత్తగా ఆయిలపామ్ సాగు చేస్తున్న ఆయిలపామ్ పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఖర్చుల గురించి అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారి, మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు వీరాస్వామి, రమేష్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

కొలువుదీరిన జైనథ్ ఆలయ పాలకవర్గం

■ అట్టహాసంగా చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం

■ ముఖ్య అతిథిగా హాజరైన కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మహా: అత్యంత ప్రసిద్ధి చెందిన జైనథ్ ఆలయ అభివృద్ధే లక్ష్యంగా నూతన పాలకమండలి సభ్యులందరూ కృషి చేయాలని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. జైనథ్ మండల కేంద్రంలోని లక్ష్మీ నారాయణస్వామి ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, టపాసులు కాలుస్తూ, డప్పు చప్పుళ్లతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ తోపాటు పాలకవర్గ కమిటీ సభ్యులు ఈఓ వామన్ రావు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలక వర్గానికి కంది శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడ్డి రూకేష్ రెడ్డి చైర్మన్ గా నియమితులైనందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డవారికి తగిన న్యాయం చేస్తానన్నారు. ఆలయ అభివృద్ధి విషయం దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళదామని సూచించారు.

అనంతరం ఆలయ అధికారులు కంది శ్రీనివాస రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, ఉప అధ్యక్షులు విలాస్ రావు పటేల్, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ కోడిచర్ల సుదర్శన్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ పుండ్రు వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉప అధ్యక్షులు పుండ్రు భీమ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, నాయకులు మునిగేల విట్టల్, గడ్డం జగదీష్ రెడ్డి, మల్లా రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ గడ్డం ప్రమీల పోతా రెడ్డి, సింగిరెడ్డి రామ్ రెడ్డి, తిప్పిరెడ్డి సంతోష్ రెడ్డి, సామ జగదీష్ రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, మేడిపట్ల హనుమాంత్ రెడ్డి, కుంట కిష్ట రెడ్డి, నరకట్ల వెంకన్న యాదవ్, రాజన్న, పెద్ద బాయి, ఎల్మ గంగా రెడ్డి, బండి కిష్టన్న, బాసా సంతోష్, మహమూద్, లేడే ఆకాష్, యెట్టీ జగదీష్ రెడ్డి, ఇస్తారీ, మడవి చంద్రకాంత్, అశోక్, యాల్ల పోతా రెడ్డి, బత్తుల శ్రీనివాస్, తమ్మల చందు, దేరా కృష్ణ రెడ్డి, అఖిల్ రెడ్డి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదాం

- కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మహా: ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఎస్‌డీఎఫ్ కింద మంజూరైన రూ. 4 కోట్ల నిధులలో 21 శాతం 86 లక్షల రూపాయలను మసీదుల అభివృద్ధి కోసం కేటాయించినట్లు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్, క్యాంపు కార్యాలయంలో మైనార్టీ పెద్దలు, మైనార్టీ నాయకులతో మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి ఫలితం ఆశించకుండా 115 పనులకు సంబంధించి ప్రతి గ్రామంలోనూ ప్రొసిడింగ్‌లు ఇచ్చామన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధే లక్ష్యంగా, అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా అందరినీ కలుపుకునిపోయి ముందుకుసాగుతామన్నారు. తాను నిత్యం ప్రజల సేవలోనే ఉంటానన్నారు. పేదరిక నిర్మూలనకు అంతా కలిసికట్టుగా కృషి చేద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలతోపాటు కాంగ్రెస్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

కల్లూరు, నవంబర్ 19, మహా: మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ నందు కల్లూరు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం ఆమె జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ చిన్ననాటి నుంచే తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ అడుగుజాడల్లో నడుచుకుంటూ హుషారుగా ఉండేదని, ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఇందిరాగాంధీ తొలుత నిరుపేదల మనసులో చెరగని ముద్ర వేసి భారతదేశ చరిత్రలో నిలిచిపోయిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి, ఎలమరెడ్డి వెంకట్రామిరెడ్డి, గోసు వెంకటకృష్ణ, గొల్ల చిన్నవీరయ్య, గుండ్ల సుక్కులు, బానోతు రావిజ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు అవకాశాలు

■ బీసీ కమిషన్ ఎవరి ఒత్తిళ్లకు గురికాదు

■ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్

ఖమ్మం జిల్లా ప్రతినిధి, నవంబర్ 19, మహా: జనాభా దామాషా ప్రకారం బీసీలకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగానే ముందస్తుగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. మంగళవారం బీసీ కమిషన్ చైర్మన్, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేశ్ వి. పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి నాడు ఖమ్మం జిల్లాలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె ఆశయాల సాధనకు కృషి చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరా గాంధీ హయాంలో బ్యాంకుల జాతీయకరణ వంటి విప్లవాత్మకమైన చర్యలు తీసుకున్నారని, ఈ కారణంగా చిన్న వ్యాపారులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకులు దగ్గరయ్యాయని అన్నారు. బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంతమంది, ఏస్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని ఆయన అన్నారు. వివిధ సంఘాల నుంచి నేరుగా వారి అభిప్రాయాలను తెలుసుకున్నామని అన్నారు. బీసీ లలో పెద్ద కులాల వారే అన్ని అవకాశాలు పొందుతున్నారు అనే అభిప్రాయం కొంతమంది వ్యక్తం చేశారని తెలిపారు. సమాజంలో జనాభా దామాషా ప్రకారం హక్కులు సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మన వర్గం నుంచి ఎవరు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేరనే బాగా ఆవేదన చిన్న కులాల వారికి ఉందని, సమగ్ర సర్వే తర్వాత బీసీ ఏ,బీ,సి,డీ వర్గీకరణ చేసిన తర్వాతే ఎన్నికలకు పోవాలని కొంతమంది సూచించారని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ కమిషన్ ప్రత్యేక అధికారి సతీష్, ఖమ్మం బీసీ అభివృద్ధి అధికారి ణి జి. జ్యోతి, కొత్తగూడెం బీసీ అభివృద్ధి అధికారిణి ఇ. ఇందిర, అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వైరా ఏసీపీ

మధిర రూరల్, నవంబర్ 19, మహా: మధిర రూరల్ మండలంలోని అమరావతి కాటన్ జన్నింగ్ మిల్లు, మంజిత్ కాటన్ జన్నింగ్ మిల్లు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని, అదేవిధంగా మధిర మండలం ఇల్లూరు గ్రామంలోని పీసీసీసీ వైరా ఏసీపీ రహెమాన్ సందర్శించారు. ధాన్యం, పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

ఘనంగా దీపోత్సవ కార్యక్రమం

ఖమ్మం సిటీ, నవంబర్ 19, మహా: కార్తీక మాసం మంగళవారం స్వామివారి జన్మ నక్షత్రం, ఆరుద్ర నక్షత్రం రోజు మమతా రోడ్ లోని శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించారు. స్వామివారి నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఆకాశదీపం వెలిగించిన తర్వాత స్వామివారికి అభిషేకం, స్వామి అమ్మవారి పూజ అనంతరం ఓంకారం త్రిశూలం స్వస్తిక్ రూపాల్లో ముగ్గులు వేసి ఆ ముగ్గుల మధ్యలో దీపాల అలంకరణ చేశారు. ఈ ఉత్సవంలో ఆలయం భక్త బృందం, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు, భక్త బృందాలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం శోభోభిపెతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కోశాధికారి పసుమర్తి రవి, మహిళా అధ్యక్షులు కోనకంచి నాగ మణి, అరుణ , సామినేని శ్రీనివాస్ , రాణి, కూచిపూడి లక్ష్మి నారాయణ, భానుమతి కృష్ణ ప్రియ, పరిషత్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆంజనేయస్వామి దేవాలయాలు



నేలకొండపల్లి, నవంబర్ 19, మహా: మండలంలోని వివిధ గ్రామాలలో ఆంజనేయస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కొత్తకొత్తూరులో పూజారి పంతంగి పవన్కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వాసవి భవన్ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ఆకుపూజను నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ కీర్తించారు. మాలధారణ భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణఘోషను వినిపించారు. ఆటా, పాటలతో భజన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కె.కోటేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వరరావు, వేముల విజయ్, నున్నా ఉదయ్, పరుచూరి బ్రహ్మం, కొత్తా రవి, కూరపాటి సతీష్, పసుపులేటి రంగయ్య, ఆంజి, పసుపులేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కోత పొలాలను తగలబెట్టొద్దు

పాలేరు, నవంబర్ 19, మహా: వరి కోతల అనంతరం అవశేషాలను తగలబెట్టోద్దని, తగలబెట్టడం వల్లన పంట సాంద్రత దెబ్బతింటుందని, అందుకే రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అవశేషాలను తగలబెట్టోద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య రైతులకు సూచించారు. కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి వరి పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాల గురించి రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు ధాన్యం మరియు పత్తి కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి, నేలకొండపల్లి ఏఈఓ లతో పామాయిల్ పంట సాగుపై సమీక్షించారు. కిష్టాపురం గ్రామంలో ఇటీవల నాటిన పామ్ ఆయిల్ మొక్కలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ గారితో కలిసి సందర్శించారు. అనంతరం జక్కేపల్లి గ్రామంలో పంట అవశేషాలు తగలబెడుతున్న రైతుల పొలాలని సందర్శించి , ఈ విధంగా చేయడంవల్ల కలిగే దుష్ప్రభావాలను రైతులకు వివరించారు. వరి కొయ్యలను భూమిలో కలియదున్నడం ద్వారా భూమి యొక్క భౌతిక స్థితి మెరుగుపడుతుందని, భూమిలో సేంద్రీయ కర్బనం పెరుగుతుందని , వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని, భూమిలోని తేమ శాతాన్ని కాపాడవచ్చు అని రైతులకు తెలియజేశారు. అనంతరం జక్కేపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని పాలేరు, జుజ్జులరావుపేట, కూసుమంచి మరియు నేలపట్ల గ్రామాలలోని ఎరువుల దుకాణాలను సందర్శించారు. డీలర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మార్పీ ధరకు మించి విక్రయించరాదని తెలిపారు. ఎరువుల వ్యాపారులందరూ ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ కు లోబడి వ్యాపారం చేయాలని సూచించారు. డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత, కూసుమంచి మరియు నేలకొండపల్లి వ్యవసాయ అధికారులు వాణి, రాధ, టెక్నికల్ ఏవో అరుణ, ఉద్యాన అధికారి అపర్ణ, కూసుమంచి, నెలకొండపల్లి మండలాల వ్యవసాయ విస్తరణాధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు బహుకరణ



కల్లూరు, నవంబర్ 19, మహా: నల్గొండ లయన్స్ క్లబ్ సభ్యులు రేపాల మదన్మోహన్ కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీవిద్యార్థులకు పదివేల రూపాయల విలువగల క్రీడా పరికరాలను మంగళవారం అంచారు. మదన్ మోహన్, చలవాది నగేష్, నరసింహారావు, నారాయణ రావుల సహకారంతో కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 287 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కోలాటం కర్రలు, చెస్ బోర్డ్స్, త్రో బాల్స్, వాలీబాల్స్, క్రికెట్ బ్యాట్స్, టెన్నిస్ బాల్, రింగ్స్ అందించారు. వారికి పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ జొన్నలగడ్డ నాగలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు, సీనియర్ టీచర్ ఎస్.కె రహీం, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ బానోతు భీమా, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పసుపులేటి వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పీఠానికి వంట పాత్రలు అందజేత

టేకులపల్లి, నవంబర్19, మహా: మండల కేంద్రంలోని కోదండ రామాలయం అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు భిక్ష ఏర్పాటు చేసుకునే వివిధ వస్తువులను వితరణ చేశారు. స్వాములు భిక్ష తయారీలో ఇబ్బంది పడద్దని పలు వ్యాపారస్తులు టేకులపల్లి వీర భద్ర వస్త్రాలయం పెద్ద గ్యాస్ స్టవ్, నందిని టెక్స్ టైల్స్ కోదాడ, శ్రీ అయ్యప్ప స్టీల్ అండ్ ఎలక్ట్రికల్ టేకులపల్లి గ్యాస్ సిలిండర్, భగవతి హ్యాండ్ లూమ్స్ బజాజ్ మిక్సీ ఖమ్మం వారు రామాలయం అయ్యప్ప పీఠం గురుస్వాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాదావత్ మాన్ సింగ్, బోడ మంగిలాల్, వనమా కిరణ్, వెంకన్న గురు స్వాముల తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ తో విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

■ అత్యుత్సాహానికిపోయి జైలుపాలు కావొద్దు

■ ఖమ్మం పోలీస్ కమిషనర్

ఖమ్మం, నవంబర్ 19, మహా: ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. యాంటీ ర్యాగింగ్ చట్టంపై ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు డిస్ట్రిక్ట్ లిగల్ సర్వీసెస్ అధారిటీ జడ్జి చంద్రశేఖర్ తో కలసి మంగళవారం అవగాహన కల్పించారు. మెడికల్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఈ సెమినార్ కార్యక్రమానికి హజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా ర్యాగింగ్ లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. చట్టాన్ని తెలుసుకొని మసులు కోవడం మూలంగా భవిష్యత్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా ఉండవచ్చన్నారు. విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యను అభ్యసించాలని, అత్యుత్సాహానికిపోయి జైలుపాలై జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నామన్నారు.

కూసుమంచిలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

పాలేరు, నవంబర్ 19, మహా : కూసుమంచి మండలం కేంద్రంలోని మినీ గాంధీభవన్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ దివంగత ప్రధాని ఉక్కుమహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హఫీజుద్దీన్, కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు తన మేథో సంపదతో దేశ ప్రజలను కష్టకాలం నుంచి బయటపడేయడమే కాకుండా దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేశారని, తద్వారా భారత దేశం అభివృద్ధి దిశగా అడుగులేస్తుందన్నారు. ఆమె వేసిన అభివృద్ధి బాటలు నేటికి స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని తెలిపారు. ఎన్నో సంస్కరణలు అమలు చేసి భారతదేశ పురోభివృద్ధికీ బాటలు వేశారని కొనియాడారు. అందుకే ఆమెకు ఉక్కు మహిళా అనే పేరు వచ్చిందని గుర్తు చేశారు. భారతదేశంపై పక్క దేశాలు, అగ్రరాజ్యాలు కన్నేసి కాట్టేయాలని చూసిన తన మేథో సంపదతో తిప్పికొట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వంగా పిలుస్తున్నమంటే ఆనాడు ఇందిరమ్మ చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలే కారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జుకూరి గోపాల్ రావు, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, పెంద్ర అంజయ్య, సాజీద్ పాషా, లింగారెడ్డి, దాసోజు వెంకటేశ్వర్లు, బొల్లికొండ శ్రీను, బానోత్ పీర్యా నాయక్, భారీ వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి, కూసుమంచి గణపేశ్వరాలయం పాలక మండలి చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, చిన్నం సంగయ్య, బెల్లంకొండ వెంకన్న, చాట్ల పరుశురామ్, గుడుపూడి రాధాకృష్ణ, అలేటి రాంబాబు, గుండా బుచ్చిరెడ్డి, కందుల వెంకన్న, బస్సా మాధవరెడ్డి, తేజావత్ బిక్షం, షేక్ నాగుల్ మీరా, తేజావత్ సైదా నాయక్, తిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో చలి మొదలు

- రెండు రోజులుగా పెరుగుతున్న చలి తీవ్రత
- క్రమక్రమంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

ఖమ్మం, నవంబర్ 19, మహా : జిల్లాలో చలి మొదలైంది. గత రెండు రోజులుగా చలి తీవ్రత క్రమేపి పెరుగుతూ వస్తుంది. జిల్లాలో సగటున 15 డిగ్రీల స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఖమ్మం నగరంలో ఉదయం కనిష్ఠ ఉష్ణోగ్రత 16 డిగ్రీలు నమోదు కాగా, మధిర, సత్తుపల్లి, ఏన్కూర్, ఎర్రుపాలెం, కామేపల్లి తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకు పడిపోయాయి. ఉదయం, రాత్రి వేళల్లో చలి తీవ్రతకు తోడు చలి గాలులు కూడా ప్రారంభమవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న మూడు రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణశాఖ ప్రకటించింది. కాగా, చలి కాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. జాతీయ రహదారులు, ప్రధాన రహదారులను ఉదయం 8 గంటల వరకు పొగమంచు కమ్మేస్తున్నది. దీంతో వాహన డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 9 గంటలు దాటిన తర్వాత తిరిగి ప్రయాణం కొనసాగిస్తున్నారు. మరికొందరు తెల్లవారినా వాహన లైట్లు వేసి ప్రయాణం సాగిస్తున్నారు. రానున్న వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని ఇప్పటికే వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిళ్లు, తెల్లవారుజామున ఉన్నిదుస్తులు ధరించాలని, సరైన జాగ్రత్తలు తీసుకోకుండా బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నది. సాధారణంగా కార్తీక మాసంలో చలి ఎక్కువగానే ఉంటుంది. కానీ పౌర్ణమి రోజు వరకు ఇటువంటి చలి కనిపించినప్పటికీ, అనూహ్యంగా గత రెండు రోజులుగా చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉన్నది.

జాగ్రత్తలు తప్పనిసరి..

చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చంటిబిడ్డలను మరింత జాగ్రత్తగా కాపాడుకోవాలంటున్నారు. గోరువెచ్చని నీళ్లతోనే స్నానం చేయించాలంటున్నారు. వృద్ధులు, చిన్నారులు స్వెట్టర్లు, మఫ్లర్లు, మంకీ క్యాప్‌లు ధరించాలని సూచిస్తున్నారు. వేడి వేడి ఆహార పదార్థాలే తీసుకోవాలంటున్నారు.

సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో విలువైంది

ములుగు జిల్లా ప్రతినిధి, మహా: నేటి సమాజంలో పాత్రికేయులు విలువ లతో కూడిన జర్నలిజం చేయాలని ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్ లు ఆయనను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పని చేయాలని, వార్త కథనాలు ప్రచురించే సమయంలో ఒకటికి రెండుసార్లు విషయాలను తెలుసుకొని అధికారులను సంప్రదించి వార్తలను ప్రచురించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యల సాధనకు ప్రభుత్వానికి తోడ్పాటును అందించాలని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి జర్నలిజం వృత్తికే వన్నె తెచ్చేలా పనిచేయాలని పేర్కొన్నారు.

ఖమ్మంలో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

ఖమ్మం క్రైమ్, నవంబరు 19, మహా : ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చినవారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్నట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో మంగళవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇటీవల కాలంలో కొందరు యువత ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. అధిక శబ్దం వచ్చేవాటిని అమర్చుతున్నారని, దీని వల్ల విపరీతమైన ధ్వని కాలుష్యం ఏర్పడడంతోపాటు.. ప్రజలు భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు ఫిర్యాదు వస్తున్నాయని అన్నారు. మరికొందరు వాహనాల హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైందని అన్నారు. ఈరోజు 25 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించామని, ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలెన్సర్ ను తొలగించి, జరిమానా విధించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ డ్రైవ్ లు ఇంకా కొనసాగుతాయని నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదే విధంగా లైసెన్స్, నెంబర్ ప్లేట్ సక్రమంగా లేని, నెంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నెంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని, పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సిఐ మోహన్ బాబు, ఆర్ఐ సాంబశివరావు, ఎస్సై రవి, రాము పాల్గొన్నారు.

అపాయింట్ మెంట్ కోసం వేచిచూసిన రోజులు మరిచిపోయారా.?

ఇల్లందు, నవంబర్ 19, మహా : పదవి, హోదా గుర్తింపును అందించిన గులాబీ పార్టీని విమర్శించే నైతిక హక్కు మీకు లేదని బీఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, లకవత్ దేవీలాల్ నాయక్, శీలం రమేష్, పరుచూరి వెంకటేశ్వర్లు, జబ్బార్ లు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ భవన్ ను హేళన చేస్తున్నవారందరు ఒకప్పుడు అదే తెలంగాణ భవన్ లో అపాయింట్మెంట్ ల కోసం వేచి చూసిన రోజులు మరిచిపోయారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియను విమర్శించే హక్కు ఎవరికీ లేదని, నేడు ఇల్లందులో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి అసెంబ్లీలో కొట్లాడి నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో హరిప్రియ నాయక్ తెచ్చిన అభివృద్ధి నిధులతోనే నేడు ఇల్లందులో కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు వేసి శంకుస్థాపనలు చేస్తున్నారన్నారు. లగచర్లలో గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని తెలంగాణ భవన్ లో హరిప్రియ నాయక్ ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ వారు ఎందుకు హడలెత్తుతున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో గెలిచిన ఏ ఎమ్మెల్యే నేటివరకు అసెంబ్లీలో మాట్లాడిన చరిత్ర లేదని, ఇల్లందు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఏకైక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం కాకుండానే హైడ్రా పేరుతో హడలెత్తిస్తుందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటూ మళ్లీ వెనుకటి రోజులు తీసుకొచ్చారని, ఇందిరమ్మ ఇళ్లకు గ్యారెంటీ ఏమో కానీ, ప్రజలు కష్టం చేసి కట్టుకున్న ఇళ్లకు గ్యారెంటీ లేకుండా పోయిందని ఆరోపించారు. ఇల్లందు నియోజకవర్గంలో కలగా మారిన బస్ డిపో కలనీ సాకారం చేసిన ఘనత హరిప్రియ, గులాబీ పార్టీదేనని, 100 పడకల ఆసుపత్రి నుంచి డయాలసిస్ వరకు ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనుల కొరకు దాదాపు రూ.1800 కోట్లతో చేశారని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో ఈరోజుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సర కాలం దగ్గరకు వస్తున్న కూడా నియోజకవర్గ కోసం కొట్లాడి తీసుకొచ్చింది ఒక రూపాయి కూడా లేదని విమర్శించారు. మరోమారు బీఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అజ్మీర బావుసింగ్, నారపాక వసంతరావు, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, చాంద్ పాషా, మునిగంటి శివ, భూక్య సురేష్, పాలడుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాలు, పేకాట ఆడితే జైలుకే : సీఐ ముత్తి

కల్లూరు, నవంబర్ 19, మహా: కోడి పందాలు, పేకాట ఆడినట్లయితే వారిపై బైండోవర్ కేసులు తప్పవని సీఐ ముత్తి లింగయ్య, ఎస్సై ఎస్కే షాకీర్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పలుచోట్ల విస్తృతంగా కోడిపందాలు, పేకాట ఆడుతున్నారని సమాచారం వచ్చిందని, మండల పరిధిలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కల్లూరు మండలం ఆంధ్ర సరిహద్దు కావడం వలన ఆంధ్ర నుంచి వచ్చి మండలంలో జూదాలకు పాల్పడుతున్నారనీ, గతంలో చాలామంది ఆంధ్ర వాళ్ళపై కేసులు నమోదు చేయడం జరిగిందని, జూదాలు మానుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. జూదాల వలన మీకు, మీ కుటుంబాలకు నష్టం జరగటమే కాకుండా పిల్లలపై ఆ ప్రభావం పడుతుందని అన్నారు. కాయ కష్టం చేసుకుని సంపాదించిన డబ్బులు జూదాలకు తగలెట్టి కుటుంబాల్ని రోడ్డున పడేయ్యొద్దని, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని ఇకనైనా జూదాలు జోలికి వెళ్లకుండా ఉండాలని సీఐ ముత్తి లింగయ్య, ఎస్సై షాకీర్ సూచించారు.

రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలి:

పాలేరు, నవంబర్ 19, మహా : ధాన్యం పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతోపాటు, బోనస్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రైతు పండించిన సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని ప్రకటించిందని, అలాగే రైతు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతు ఖాతాలో ధాన్యం డబ్బులను జమ చేస్తానని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ నేటి కూడా రైతులకు డబ్బును 48 గంటల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు), మల్లెల సన్మతరావు, యడవెల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేత

మణుగూరు , నవంబర్ 19, మహా: హైదరాబాద్ కు చెందిన ప్రముఖ శ్రీనివాసన్ మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పాఠశాలకు మంగళవారం రెండు లక్షల ఆరు వేల రూపాయల విలువ గల బియ్యం, నిత్యవసరవస్తులను ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహకులు బి జగన్మోహన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శరత్ అద్దంకి ఆర్థిక సహకారంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేకించి పేద విద్యార్థులు చదువుతో తమ జీవితాలకు బంగారు బాట వేసే విధంగా సంస్థ తోడ్పాటున అందిస్తుందన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు శ్రీనివాసన్ మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. అందులో భాగంగానే మణుగూరులోని శ్రీ విద్యాభ్యాస పాఠశాలకు తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా మూడు పూటలా కడుపునిండా భోజనం చేసే విధంగా నిత్యవసర వస్తువులు బియ్యం అందజేయడం జరిగిందన్నారు. ట్రస్ట్ సహకారంతో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కళలలో కూడా చక్కగా రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చదువుకు దూరమైన ఎంతోమంది గిరిజన విద్యార్థులను చేరదీసి ఈ పాఠశాల నిర్వహిస్తున్నామని, అన్ని విధాలుగా సహకరిస్తున్న శ్రీనివాసన్ మునుస్వామి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శరత్ అద్దంకి విద్యార్థుల తరపున కృతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమావత్ వెంకటేశ్వర్లు, ఉల్లెందుల సురేష్, జంపాల శ్రీనివాస్, దుగ్యాల సుధాకర్, తూముల తరుణ్ కుమార్, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్ డి నాసర్ పాషా, జంపాల రఘు, దీపక్, పాఠశాల సిబ్బంది సుహాసినీ దేవి, స్వాతి, కావేరి, రాధా తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ కృషి ఫలితంగానే కార్మికులకు ప్రమోషన్లు

ఇల్లందు, నవంబర్ 19, మహా: ఏఐటీయూసీ కృషి ఫలితంగానే ఇల్లందు కార్మికులకు టైమ్ రేటెడ్ ప్రమోషన్లు రావడం జరిగిందని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ లు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రమోషన్లు కల్పించిన జీఎం జాన్ ఆనంద్, డీజీఎం పర్సనల్ జీవీ. మోహన్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 17న పంపు ఆపరేటర్ ప్రమోషన్ ఇంటర్వ్యూ నిర్వహించారని, కోల్ శాంప్లింగ్, డంప్ మెన్ ట్రిప్ మెన్ ప్రమోషన్లు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రమోషన్ల విషయంలో ఏఐటీయూసీ కృషిని కార్మికులు గ్రహించాలని కోరారు.

సర్వే విభాగంలో ఖాళీ పోస్టులకు రాత, ప్రాక్టికల్ పరీక్ష నిర్వహణ

ఇల్లందు, నవంబర్ 19, మహా: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్ మెన్, చైన్ మెన్ పోస్టుల కొరకు అర్హత కలిగిన ఉద్యోగుల నుండి దరఖాస్తు కోరడం జరిగింది. దరఖాస్తులు చేసుకున్న ఉద్యోగులకు ఎస్ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంవీటీసీ కార్యాలయంలో వ్రాత, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్ మెన్ 2, చైన్ మెన్ 2 పోస్టుల కొరకు నోటిఫికేషన్ విడుదల చేసి అర్హత ఉన్నవారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి పరీక్షలు (వ్రాత, ప్రాక్టికల్) నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (ఐఇ) గిరిధర్ రావు, డీజీఎం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, డీజీఎం (సర్వే) బాలాజీ నాయుడు, సర్వే అధికారి రవీందర్, ఎంవీటీసీ మేనేజర్ అంజిరెడ్డి, క్లర్క్ మౌనిక, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్దే తుమ్మల ధ్యేయం

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 19, మహా: నగర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పనిచేస్తున్నారని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. మంగళవారం ఖమ్మంలో పలు డివిజన్లలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మంత్రి తుమ్మల సూచనల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్, కాంగ్రెస్ నాయకులు కల్వకుంట గోపాల్, బాణాల లక్ష్మణ్, దేవత శంకర్ నాయక్, రవి పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు అవకాశమివ్వొద్దు

ముదిగొండ, నవంబర్ 19, మహా: మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ ఆకస్మిక తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతుల వద్ద పత్తి కొనుగోలు జరగాలని అలాగే సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దని అన్నారు. అంతకుముందు మిల్లులో రైతులతో మాట్లాడి ధర, విక్రయ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ప్రవేశం మొదలు తేమశాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రతో కూడిన ఆధార్ అను సంధానం, ఓటీపీ విధానాన్ని కంప్యూటర్ లో ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం జిన్నింగ్ అధికారుల తో మాట్లాడి రైతులకు ఎన్ని రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమ అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, నేల కొండపల్లి మార్కెట్ కమిటీ మెంబర్ నాగేశ్వరి, జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రమేష్ తదితరులు ఉన్నారు.

బేడ బుడగ జంగాల జిల్లా సహాయ కార్యదర్శిగా శ్రీపాటి నాగరాజు

బోనకల్, నవంబర్ 19, మహా: జిల్లాలోని ప్రధాన కేంద్రంలో మంగళవారం బేడ బుడగ జంగాల జిల్లా కమిటీ ముఖ్య సమావేశం జిల్లా కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కళ్యెం సీతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బేడ బుడగ జంగాల అధ్యక్షులు సిరిగిరి మన్యం హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పస్తం సహదేవ రాజ్, ఉపాధ్యక్షులుగా పస్తం వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గంజాయి కృష్ణ, సహాయ కార్యదర్శి మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన శ్రీపాటి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు మరికొంతమంది కార్యవర్గం ఎన్నికయ్యారు. గతంలో నాగరాజు మండల బేడ బుడగ జంగాల అధ్యక్షులుగా పనిచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సిరిగిరి మన్యం మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాలమైన బేడ బుడగ జంగాలు రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నా, ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందడంలో పూర్తిగా వెనకబడి ఉన్నామన్నారు. తమ జాతిని ప్రభుత్వం గుర్తించి, జంగాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



ముదిగొండ, నవంబర్ 19, మహా: స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ మరియు రెవెన్యూ సిబ్బందితో కలిసి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్, సీనియర్ అసిస్టెంట్ నాగ లక్ష్మీ, జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి రవీందర్, జాన్ పాషా, రమా దేవి, రఫీ, అబ్బాస్, ధరణి ఆపరేటర్ ప్రవీణ్, రికార్డు అసిస్టెంట్ సత్యా నందం, చైన్ మెన్ జానీ మియా, అటెండర్లు ఉపేంద్రమ్మ, నిహారిక తదితరులు ఉన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఖమ్మం సిటీ, నవంబర్ 19, మహా: జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో గురువారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 107 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి శ్రేణులతో కలిసి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. తదుపరి నగరంలోని పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఆశ్రమ పాఠశాలకు ఎమ్మెల్యే చొరవతో కొత్త క్రీడా ప్రాంగణం

అశ్వారావుపేట / దమ్మపేట, నవంబర్ 19, మహా: దమ్మపేట మండలం అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు తగిన క్రీడా ప్రాంగణం లేకపోయినా, కొద్దికాలంగా పాఠశాల పరిధిలోని స్వల్ప స్థలంలోనే కృషి చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిస్తున్నారు. అరకొర వసతులతో కూడా పతకాలను సాధించడం విద్యార్థినుల క్రీడా నైపుణ్యాన్ని చాటుతోంది. తాజాగా అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన వసతులపై పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్రీడా ప్రాంగణం లేకఆటల కోసం ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే స్పందించి పాఠశాల పక్కన ఖాళీగా ఉన్న స్థలాన్ని యజమానితో చర్చించి, పాఠశాల కోసం అందుబాటులోకి తీసుకురావడంలో చొరవ చూపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం స్థల సమీకరణ పనులు పూర్తి చేసి, క్రీడా ప్రాంగణ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఫిజికల్ డైరెక్టర్ వెంకన్న, స్థానిక కాంగ్రెస్ నాయకులు వాడే వెంకట్రావు, పెనుబల్లి రమేష్ బాబు, కాక ప్రసాద్, యువ నాయకుడు కాక రమేష్, కూరం నాగేష్, కొండ్రు సాయి, నందిగామ గౌతం, కూరం సతీష్, జయంత్, వెంకటేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకోండి

ముదిగొండ, నవంబర్ 19, మహా: నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని ముదిగొండ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గుర్రం సంగయ్య కోరారు. ఈ సందర్భంగా ఈ 26వ తేదీ నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సభ్యత్వ రుసుము 100/ మాత్రమేనని, ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేయాలని కొరారు. ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమాని, వెంటనే పార్టీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. ప్రమాదం సంభవించి చనిపోతే, వెంటనే ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఖర్చులకు పదివేలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా చనిపోయిన కుటుంబానికి రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ ను అందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలకు ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

GNN తెలుగు

మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ | 20-11-2024 | వ్యాపార వార్తలు | BUSINESS NEWS | WWW.MAHAADAILY.COM

మళ్లీ పెరిగిన బంగారం ధర..

92 వేలకు పెరిగిన వెండి ధర

న్యూఢిల్లీ : గత కొద్ది రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం మళ్లీ ప్రియమైంది. ప్రస్తుత పెండ్లిళ్ల సీజన్‌కావడంతో ఆభరణాల వర్తకులు, రిటైలర్లు ఎగబడి కొనుగోళ్లు జరపడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ ఊపందుకోవడంతో ధరలు పెరిగాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. గత నాలుగు రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి ధర సోమవారం ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన తులం ధర రూ.400 పెరిగి రూ.77,450కి చేరుకున్నది. అంతకు ముందు ధర రూ.77,050గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ ధర రూ.660 ఎగబాకి రూ.76 వేల పైకి రూ.76,310కి చేరుకున్నది. అలాగే 22 క్యారెట్ గోల్డ్ ధర రూ.600 ఎగబాకి రూ.69,950 పలికింది.

92 వేలకు వెండి

బంగారంతోపాటు వెండి కూడా వెలిగింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,810 అధికమై రూ.92 వేలు పలికింది. అంతకుముందు ఇది రూ.90,190గా ఉన్నది. కానీ హైదరాబాద్‌లో మాత్రం రూ.99 వేల వద్ద స్థిరంగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ ధర భారీగా పుంజుకోవడంతోపాటు దేశీయంగా కొనుగోళ్లు ఊపందుకోవడం వల్లనే ధరలు పెరిగాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది తెలిపారు. అలాగే గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,600 డాలర్ల పైన కదలాడుతుండగా, వెండి 26 డాలర్ల స్థాయిలో ఉన్నది.

వరుస నష్టాలకు బ్రేక్..

లాభాల్లోకి స్టాక్ మార్కెట్లు..

మహా, బిజినెస్: దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వరుసగా ఏడు సెషన్లలో నష్టాలను చవిచూసిన మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరించడంతో వరుసగా నష్టాలను చవిచూశాయి. బ్లూచిప్ స్టాక్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రాణించడం, ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలు, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్లు సానుకూలంగా మొదలయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా లాభాల్లో కొనసాగింది. నిఫ్టీ సైతం దాదాపు 600 పాయింట్ల వరకు చేరింది. చివరలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు స్వల్పంగా తగ్గాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 77,548.00 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో ఒకదశలో 77,411.31 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 78,451.65 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 239.38 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద ముగిసింది. నిఫ్టీ 64.70 పాయింట్ల లాభంతో 23,518.50 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఎంఅండ్ఎం, ట్రెంట్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐషర్ మోటార్స్ టాప్ గెయినర్స్‌గా ఉండగా.. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, హిందాల్కో నష్టపోయాయి. సెక్టార్లలో మీడియా, ఆటో, రియల్టీ 12.5 శాతం, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి.

365 రోజులూ జియో 5జీ

అన్‌లిమిటెడ్ ప్లాన్ ఇలా..!

దేశంలోకెల్లా అతిపెద్ద టెలికం కంపెనీ జియో (Jio) తన కస్టమర్ల కోసం అసాధారణమైన కేర్ తీసుకుంటున్నది. ఇందుకోసం సంవత్సరం పొడవునా అన్ లిమిటెడ్ 5జీ డేటా వినియోగానికి వీలుగా రూ.601తో 'అన్ లిమిటెడ్ 5జీ అప్ గ్రేడ్' ఓచర్ తెచ్చింది. 4జీ యూజర్లు కూడా ఈ ఓచర్ సాయంతో 5జీ సేవలు పొందొచ్చు. దీన్ని మై జియో యాప్ లోనే కొనుగోలు చేసి యాప్ లోనే యాక్టివేట్ చేసుకోవచ్చు. అవసరమైతే ఈ ఓచర్ స్నేహితులకు గిఫ్ట్ మాదిరిగా పంపుకోవచ్చునని జియో తెలిపింది.

యూజర్లకు 5జీ సేవలు అందుబాటులోకి తెచ్చినప్పుడు 5జీ స్మార్ట్ ఫోన్, నెట్ వర్క్ గల వారికి వెల్ కం ఆఫర్ కింద ఫ్రీ 5జీ డేటా అందించింది. రూ.239 కంటే ఎక్కువ రీచార్జీ చేసుకున్న వారికి ఈ సౌకర్యం కల్పించింది. రోజువారీగా 2జీబీ డేటా ప్లాన్ రీచార్జీ చేసుకున్న వారికి అపరిమిత 5జీ డేటా ఆఫర్ చేస్తోంది. అంటే ప్రతి నెలా రూ.349 ప్లాన్ రీ చార్జి చేసుకున్న వారికి మాత్రమే జియో ఉచితంగా 5జీ డేటా అందిస్తుందన్న మాట.

రిటైల్ దుకాణాలకు క్విక్ కామర్స్ దెబ్బ..

ఉదయ్ కోటక్ ఆందోళన

మహా, బిజినెస్: క్విక్ కామర్స్ ప్రభావం పెరిగిపోవడంపై ప్రముఖ ప్రైవేట్ బ్యాంకు కోటక్ మహీంద్రా బ్యాంక్ ఫౌండర్ ఉదయ్ కోటక్ ఆందోళన వ్యక్తం చేశారు. సంప్రదాయ రిటైల్ స్టోర్లకు 'క్విక్ కామర్స్' బిజినెస్ నుంచి ముప్పు పొంచి ఉందన్నారు. శరవేగంగా పెరుగుతున్న బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ఫ్లాట్ ఫామ్స్ .. భారత రిటైల్ వ్యాపారానికి విఘాతం కలిగిస్తున్నాయని చెప్పారు. ఇది రాజకీయ సమస్యగా పరిణమించే అవకాశం ఉందని ఉదయ్ కోటక్ హెచ్చరించారు. ఓ ఆంగ్ల టీవీ చానెల్ నిర్వహించిన చర్చాగోష్టిలో ఆయన మాట్లాడుతూ.. 'స్థానిక రిటైల్ దుకాణాలకు క్విక్ కామర్స్ ఒక సవాల్‌గా మారుతుంది. ఈ సవాల్ రాజకీయ సమస్యగా పరిణమించే అవకాశం ఉంది' అని హెచ్చరించారు. ఐపీఓ ద్వారా స్విగ్గీ దేశీయ స్టాక్ మార్కెట్లలో ఏడు శాతం ప్రీమియంతో లిస్టయిన నేపథ్యంలో ఉదయ్ కోటక్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని విధంగా భారత్ లో క్విక్ కామర్స్ బిజినెస్ విజయవంతమైందన్నారు. ఈ ఏడాది క్విక్ కామర్స్ బిజినెస్ 6.1 బిలియన్ డాలర్లకు.. వచ్చే ఆరేండ్లలో 40 బిలియన్ డాలర్లకు చేరుతుందని దాటుమ్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది.

ఒకేరోజు 5 లక్షల మంది.. రికార్డు స్థాయికి విమాన ప్రయాణికులు

ఆదివారం ప్రయాణించిన విమాన ప్రయాణికులు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా విమానాల్లో ప్రయాణించేవారు రికార్డు స్థాయికి చేరుకున్నారు. ఆదివారం ఒకేరోజు ఏకంగా 5 లక్షల మంది దేశీయంగా విమానాల్లో ప్రయాణించారు. పండుగ, పెండ్లిళ్ల సీజన్‌కావడంతో ప్రయాణాలు చేసేవారు అధికంగా ఉన్నారని పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ నెల 17న ఒకేరోజు దేశీయంగా నడిచిన 3,173 విమానాల్లో 5,05,412 మంది ప్రయాణించారని తెలిపింది.

హైదరాబాద్‌లోనూ పెరిగారు..

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గత నెలలో విమాన ప్రయాణికులు 22 శాతం మేర పెరిగినట్లు జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ తాజాగా వెల్లడించింది. అక్టోబర్ నెలలో 24.95 లక్షల మంది ప్రయాణించారు.

దేశం-విదేశం NATIONAL NEWS

ఆ ఇద్దరు ఆర్థిక నేరగాళ్లను భారత్‌కు అప్పగించండి..

బ్రిటన్‌ను కోరిన ప్రధాని మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలో బిజీ బిజీగా గడుపుతున్నారు. ప్రస్తుతం ఆయన బ్రెజిల్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. బ్రెజిల్ రాజధాని రియో డి జెనీరో వేదికగా సోమవారం ప్రారంభమైన జీ20 దేశాల శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా పలు దేశాధినేతలతో మోదీ వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను భారత్‌కు అప్పగించాలని ఆయన్ని మోదీ కోరారు.

భారత్‌లో రూ.9వేల కోట్ల మేరకు బ్యాంకు రుణం ఎగవేసి విజయ్ మాల్యా దేశం విడిచి పారిపోయిన విషయం తెలిసిందే. 2016లో ఆయన లండన్ పారిపోయాడు. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు నీరవ్ మోదీ దాదాపు రూ.14 వేల కోట్ల రుణం ఎగవేసిన ఉదంతం 2018లో వెలుగులోకి వచ్చింది. అతను కూడా విదేశాలకు పారిపోయాడు. ఈ కేసును సీబీఐ, ఈడీ విచారిస్తోంది. దర్యాప్తులో భాగంగా నీరవ్ ఆస్తులను కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ ఇద్దరు ఆర్థిక నేరగాళ్లను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో నీరవ్ మోదీ తమదేశంలోనే నివసిస్తున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం 2018 డిసెంబర్‌లో ప్రకటించింది. దీంతో అతడిని తమకు అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేయగా.. 2019లో నీరవ్ మోదీని అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. అతన్ని భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ ప్రభుత్వం ఆమోదం కూడా తెలిపింది. ఈ పరిణామాలతో నీరవ్ అక్కడి కోర్టులో పిటిషన్ వేయగా.. దాన్ని న్యాయస్థానం కొట్టివేసింది. తాజాగా వీరిని అప్పగించాలంటూ బ్రిటన్ ప్రధానిని మోదీ కోరారు. వీరితోపాటు పన్ను ఎగవేత, మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న మధ్యవర్తి సంజయ్ భండారీని కూడా రప్పించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నది.

జీశాట్ ఉపగ్రహాన్ని స్పేస్‌ఎక్స్ ఎందుకు ప్రయోగించింది..?

ఇస్రో మాజీ చైర్మన్ల మాట ఇదే..!

భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO) రూపొందించిన జీశాట్ ఎన్2 ఉపగ్రహాన్ని స్పేస్‌ఎక్స్ సంస్థ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఫ్లోరిడాలోని కేప్ కెనవెరాల్ ప్రయోగ కేంద్రం నుంచి స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి మూసుకెళ్లింది. వాణిజ్యపరంగా స్పేస్‌ఎక్స్ సంస్థతో ఇస్రో ప్రయోగం చేపట్టడం ఇదే తొలిసారి. ఇస్రో ఇటీవల విజయవంతంగా పలు ప్రయోగాలు నిర్వహించింది. జీశాట్ ఉపగ్రహం కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఎందుకు స్పేస్‌ఎక్స్‌పై ఇస్రో ఆధారపడిందని చాలామంది ఆరా తీస్తున్నారు. అయితే, ఇందుకు కారణాలు ఉన్నాయని ఇస్రో మాజీ చైర్మన్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సమాధానం ఇచ్చారు. ఇస్రో వద్ద 4వేల కిలోల కంటే ఎక్కువ బరువున్న ఉపగ్రహాలను ప్రయోగించేందుకు తగిన సామర్థ్యం లేదని.. దాంతో భారత్ కొత్త కమ్యూనికేషన్ శాటిలైట్ జీశాట్ ఎన్2 ప్రయోగం కోసం ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌పై ఆధారపడాల్సి వచ్చిందని ఇస్రో మాజీ చీఫ్‌లు తెలిపారు.

4,700 కిలోల బరువున్న జీశాట్ స్పేస్‌ఎక్స్ ఫాల్కన్9 రాకెట్ ద్వారా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ శాటిలైట్ భారత్‌లోని వివిధ ప్రాంతాలలో విమాన ప్రయాణ సమయంలో బ్రాడ్‌బ్యాండ్ సేవలు, ఇంటర్నెట్ కనెక్టివిటీని మెరుగుపరచనున్నది. ఇస్రో ప్రయోగ వద్ద ఉన్న రాకెట్ల కన్నా ఉపగ్రహం బరువు ఎక్కువగా ఉండడంతో ఇతర సంస్థల నుంచి రాకెట్‌ని నింగిలోకి పంపినట్లుగా ఇస్రో మాజీ చైర్మన్ కే శివన్ తెలిపారు. ఇస్రోకు నాలుగు టన్నుల పరకు బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి మోసుకువెళ్లగలుగుతాయని.. కొత్త జీశాట్ బరువు 4.7టన్నులు ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇస్రో రాకెట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఇస్రో మాజీ చీఫ్ జీ మాధవన్ నాయర్ మాట్లాడుతూ, 4.7 టన్నుల భారీ ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి భారతదేశానికి మరింత ప్రయోగ సామర్థ్యం అవసరమన్నారు. తర్వాతి తరం రాకెట్ల కోసం ఇస్రో ప్రయత్నాలు చేస్తుందన్నారు.

దేశం చూపు మహారాష్ట్ర వైపు

నేడే ప్రజాతీర్పు

మహా: మహారాష్ట్రలో నేడు పోలింగ్ జరగనున్నది. ఇందుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరగనున్నది. మొత్తం 288 నియోజకవర్గాల్లో 9కోట్ల 63లక్షల 69వేల 410మంది ఓటర్లు ఉన్నారు. 4వేల 136మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. దాదాపు 6లక్షల మంది ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారని ఈసీ స్పష్టం చేసింది.

జార్ఖండ్ రెండో విడత పోలింగ్

ఇటు జార్ఖండ్ లో కూడా రెండో విడత ఎన్నికల పోలింగ్ జరగనున్నది. ఈ రెండో విడతలో 38 స్థానాలకు పోలింగ్ జరగనున్నది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఈసీ ఇప్పటికే సిద్ధం చేసింది. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరగనున్నది. పలు సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే ఓటింగ్ ముగించనున్నట్లు ఈసీ పేర్కొంది. రెండో దశ పోలింగ్ లో మొత్తం 1.23 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 38నియోజకవర్గాల్లో మొత్తం 528మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇదిలా ఉంటే.. ఈ నెల 13న మొదటి విడతగా 43 స్థానాలకు ఈసీ పోలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే.

పొగమంచు కారణంగా ఢీకొన్న వాహనాలు..

ఇద్దరు మృతి.. అనేక మందికి గాయాలు



మహా, ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతంలోని పలు రాష్ట్రాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. కాలుష్యానికి తోడు దట్టమైన పొగ మంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ పడిపోయింది. పొగ మంచు కారణంగా నోయిడా, యూపీలో ఇవాళ ఉదయం జరిగిన పలు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 30 మందికిపైగా గాయపడ్డారు. ఈస్టర్న్ ఫెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వేపై తక్కువ దృశ్యమానత కారణంగా ఓ ట్రక్కు ముందు వాహనాన్ని ఢీ కొట్టింది. అదే సమయంలో పానిపట్ నుంచి మధురకు వెళ్తున్న బస్సు.. ట్రక్కును వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సులోని దాదాపు 12 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

కాలుష్య కట్టడికి కృత్రిమ వర్షమే ఏకైక పరిష్కారం..

అనుమతివ్వండి.. కేంద్రానికి ఢిల్లీ మంత్రి లేఖ

మహా, ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిన విషయం తెలిసిందే. తాజాగా ఢిల్లీ - ఎన్సీఆర్‌లో గాలి నాణ్యత సూచి 500 మార్క్‌కు చేరింది. వాయు కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు కృత్రిమ వర్షం కురిపించడం ఒక్కటే ఏకైక పరిష్కారమని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు. రాజధానిలో కృత్రిమ వర్షం కురిపించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోది జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన లేఖ రాశారు. 'ఉత్తర భారతాన్ని పొగ పొరలు కమ్మేశాయి. స్మోగ్ నుంచి విముక్తికి కృత్రిమ వర్షమే ఏకైక పరిష్కారం. ఇది మెడికల్ ఎమర్జెన్సీ. ఈ విషయమై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రికి అనేక సార్లు లేఖలు రాశాను. అయినా వారు పట్టించుకోలేదు. కాలుష్య నియంత్రణకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ప్రధాన మంత్రి మోదీ జోక్యం చేసుకోవాలి. వాయు కాలుష్యాన్ని కట్టడి చేయడానికి ఓ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలి' అని గోపాల్ రాయ్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో కృత్రిమ వర్షంపై తాను ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో లేఖలు రాసినట్లు చెప్పారు. ఇవాళ కూడా నాలుగోసారి లేఖను పంపినప్పటికీ పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ ఈ విషయంపై ఒక్క సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. ఈ సమస్యకు స్పష్టమైన పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

సఫారీలకు గుడ్‌న్యూస్..
కెప్టెన్ వచ్చేస్తున్నాడు

మహా, స్పోర్ట్స్: ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌పై ఆశలు పెట్టుకున్న దక్షిణాఫ్రికాకు గుడ్ న్యూస్. రెగ్యులర్ కెప్టెన్ తెంబా బవుమా మళ్లీ జట్టులోకి వచ్చాడు. గాయం కారణంగా బంగ్లాదేశ్ సిరీస్‌కు దూరమైన బవుమా ఫిట్‌నెస్ పరీక్షలో గట్టెక్కాడు. దాంతో, శ్రీలంకతో రెండు సిరీస్‌ల కోసం దక్షిణాఫ్రికా సెలెక్టర్లు అతడికే పగ్గాలు అప్పగిస్తూ స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. అనుకున్నట్టే స్టార్ పేసర్ లుంగి ఎంగిడి శ్రీలంక సిరీస్‌కు దూరం కానున్నాడు. దాంతో, పేస్ దళానికి సీనియర్ ఆటగాడు కబిసో రబడ నాయకత్వం వహించనున్నాడు. శ్రీలంకతో జరుగబోయే రెండు టెస్టుల సిరీస్‌లోనూ విజయం సాధిస్తే బవుమా బ్యాచ్ డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాల్ని మెరుగుపరుచుకుంటుంది.

దక్షిణాఫ్రికా స్క్వాడ్ :

తెంబా బవుమా(కెప్టెన్), డేవిడ్ బెడింగమ్, టోనీ డిజోర్జి, ట్రిస్టన్ స్టబ్స్, రియాన్ రికెల్టన్, కేల్ వెర్రిన్నే, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, ఏడెన్ మర్క్‌రమ్, వియాన్ ముల్డర్, సెనురన్ ముతుస్వామి, డేన్ పేటర్సన్, కగిసో రబడ, గెరాల్డ్ కోయెట్జీ. బవుమా గైర్హాజరీలో దక్షిణాఫ్రికాకు ఎడెన్ మర్క్‌రమ్ సారథ్యం వహించాడు. అతడి కెప్టెన్సీలో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లిన సఫారీ జట్టు 2-0తో సిరీస్ గెలుపొంది చరిత్ర సృష్టించింది. దాంతో, ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా ఐదో స్థానానికి దూసుకొచ్చింది. టెస్టు సిరీస్ షెడ్యూల్ చూస్తే.. డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ మైదానంలో నవంబర్ 27 నుంచి తొలి టెస్టు మొదలుకానుంది. అనంతరం డిసెంబర్ 5 నుంచి సెయింట్ జార్జ్ పార్క్‌లో రెండో టెస్టులో సఫారీ, లంక జట్లు తలపడనున్నాయి.

ఇంగ్లండ్ కాదు..
ఆస్ట్రేలియాకు కఠిన ప్రత్యర్థి భారత జట్టే

మహా, స్పోర్ట్స్: ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తును నిర్ణయించే బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ కోసం భారత్, ఆస్ట్రేలియాలు కాచుకొని ఉన్నాయి. నవంబర్ 22న పెర్త్ వేదికగా తొలి టెస్టు జరుగనుంది. గత పర్యటనల్లో ఆసీస్‌కు షాకిచ్చిన టీమిండియా హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. ఈ నేపథ్యంలో ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు భారత జట్టు గట్టి సవాల్ విసురుతుందని పాంటింగ్ అన్నాడు. అంతేకాదు కంగారూ జట్టుకు కఠిన ప్రత్యర్థిగా టీమిండియా అవతరించిందని రికీ తెలిపాడు. 'ఈమధ్య కాలంలో ఆస్ట్రేలియాకు తగ్గ పోటీదారుగా భారత జట్టు ఎదిగింది. ఇక ఇంగ్లండ్ గురించి ఆందోళన అవసరం లేదు. టీమిండియాపై దృష్టి పెట్టాలి. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత జట్టుతో ఆసీస్ తలపడింది. అనంతరం వన్డే వరల్డ్ కప్ ఫైనల్లోనూ ఇరుజట్లు ఢీకొన్నాయి. ఇప్పటి భారత జట్టు అన్ని విభాగాల్లో పటిష్టంగా కనిపిస్తోంది' అని పాంటింగ్ వెల్లడించాడు. కంగారూ జట్టు మాత్రం ఈసారి ట్రోఫీని వదిలేయొద్దనే కసితో పెర్త్ పిచ్ పేస్‌కు, బౌన్స్‌కు అనుకూలించే విధంగా 10 మిల్లీ మీటర్ల ఎత్తులో గడ్డి పెంచుతోంది కూడా.

సునీల్ గవాస్కర్‌కు గట్టి
కౌంటర్ ఇచ్చిన రిషబ్ పంత్

ముంబై: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ రిషబ్ పంత్ విషయంలో.. ఇటీవల మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ వివాదాస్పద కామెంట్ చేశారు. ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో.. ఢిల్లీ జట్టు కెప్టెన్‌గా పంత్‌ను రిటేన్ చేయాలని యోచిస్తున్నది. కానీ డబ్బు అంశంలో రిషబ్ పంత్ మరో జట్టును ఆశ్రయించనున్నట్లు గవాస్కర్ పేర్కొన్నారు. రిటెన్షన్ ఫీజు దృష్ట్యా ఢిల్లీ ఫ్రాంచైజీని వదులుకునేందుకు పంత్ రెడీ అయినట్లు గవాస్కర్ ఆరోపించారు. యాన్ని చెప్పారు. డబ్బు కోసం ఢిల్లీని వీడడం లేదన్నాడు. తనను రిటేన్ చేసుకునే అంశం డబ్బుతో ముడిపడి లేదని పంత్ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు.

ప్రస్తుతం పంత్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. దీంతో అతన్ని సొంతం చేసుకోవాలని అన్ని ఐపీఎల్ జట్లు చూస్తున్నాయి.పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ గెయింట్స్, ఆర్సీబీ కూడా పంత్ కోసం పంతం పట్టేలా ఉన్నాయి.

ఆటగాళ్ల వేలం గురించి స్టార్ స్పోర్ట్స్ ఓ వీడియోను షేర్ చేసింది. ఆ వీడియోలో గవాస్కర్ ఆ కామెంట్ చేశారు. వేలంలో తమ విలువను గ్రహించిన ఆటగాళ్లు తమ స్వంత ఫ్రాంచైజీలను వదిలి వెళ్తుంటారని గవాస్కర్ పేర్కొన్నారు. రిషబ్ పంత్ కేసు కూడా ఇలాంటిదే అని తెలిపారు. కానీ పంత్‌ను రిటేన్ చేసుకునేందుకు ఢిల్లీ జట్టు ప్రయత్నిస్తుందని గవాస్కర్ అంచనా వేశారు. చాలా వరకు జట్లలో రిటేన్ చేసుకున్న ఆటగాళ్లు ఫీజు పెరిగిందని, అంటే ఫీజు విషయంలో పంత్ వెనుకడుగు వేసి ఉంటారని గవాస్కర్ తెలిపారు.

ఢిల్లీ జట్టుకు కెప్టెన్ కూడా లేదు కాబట్టి, కచ్చితంగా ఆ జట్టు పంత్‌ను సొంతం చేసుకుంటుందన్నారు. అయితే డబ్బు విషయంలో జట్టుకు దూరం అవుతున్నట్లు వచ్చిన వార్తలను పంత్ ఖండించారు. గవాస్కర్ వీడియోను ఉద్దేశిస్తూ పంత్ ఈ విష

డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటన.. లేడీ సెహ్వాగ్‌పై వేటు

మహా, స్పోర్ట్స్: మహిళల టీ20 వరల్డ్ కప్ వైఫల్యం నుంచి తేరుకొని స్వదేశంలో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత జట్టు మరో సిరీస్‌కు సిద్ధమవుతోంది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా వెళ్లనుంది. దాంతో, ఈ పర్యటన కోసం మంగళవారం భారత సెలెక్టర్లు 16 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా కంగారూ దేశం వెళ్లనున్న బృందంలో షఫాలీ వర్మపేరు లేదు. పొట్టి వరల్డ్ కప్, ఆ పై న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఘోరంగా విఫలమైన లేడీ సెహ్వాగ్‌పై వేటు పడింది. కివీస్‌పై మూడు మ్యాచుల్లో షఫాలీ 59 రన్స్ చేసిందంతే. దాంతో, ఆమెను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు. అంతేకాదు యువ ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్ సైతం బృందంలో చోటు దక్కించుకోలేకపోయింది. ఏడాది కాలంగా జట్టుకు దూరమైన సీనియర్ ఆల్‌రౌండర్ హర్లీన్ డియల్ మళ్లీ బ్లూ జెర్సీ వేసుకోనుంది.

బ్రిస్బేన్ వేదికగా

డిసెంబర్ 5వ తేదీ నుంచి భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వన్డే సిరీస్ మొదలు కానుంది. రెండో వన్డే డిసెంబర్ 8న బ్రిస్బేన్‌లోని అలెన్ బోర్డర్ స్టేడియంలో జరుగనుంది. ఇక మూడో వన్డేను డిసెంబర్ 11న పెర్త్‌లోని వాకా మైదానంలో నిర్వహించనున్నారు.

భారత జట్టు స్క్వాడ్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రియా పూనియా, జెమీమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, యస్తికా భాటియా(వికెట్ కీపర్), రీచా ఘోష్(వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, మిన్నుమని, ప్రియా మిశ్రా, రాధా యాదవ్, తితస్ సాధు, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్, సైమా థాకూర్.

సినిమా వార్తలు MOVIE NEWS



కథ విన్న వెంటనే
నా మైండ్ బ్లో అయ్యింది
అప్పుడు ఎంప్లాయినీ, ఇప్పుడు హీరోయినయ్యా
మూవీలో పల్లెటూరి అమ్మాయిలా కనిపిస్తా
నేను హైదరాబాదులో పుట్టా.. హీరోయిన్ మానస వారణాసి

సినిమా, మహా: సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'తో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. గుణ 369తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ నెల 22 ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మానస వారణాసి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

మహా: మీ నేపథ్యం గురించి చెప్పండి?

మానస వారణాసి: నేను హైదరాబాదులోనే పుట్టాను. టెన్త్ క్లాస్ వరకు మలేషియాలో చదువుకున్నాను. హైదరాబాదులో ఇంజనీరింగ్ చేశాను. కార్పొరేట్ కంపెనీలో జాబ్ చేశాను. ఆ తర్వాత మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్నాను. మిస్ ఇండియా టైటిల్ గెలిచాను. మిస్ వరల్డ్ పోటీల్లో ఇండియాను రిప్రజెంట్ చేశాను. తర్వాత జాబ్ చేసుకోవాలా? ఈ అవకాశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలా? అని ఆలోచిస్తున్నపుడు మూవీ వర్క్ షాప్స్ కి వెళ్లాను. దేవకి నందన వాసుదేవ లాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది.

మహా: ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?

మానస వారణాసి: నా క్యారెక్టర్ పేరు సత్యభామ. తను విజయనగరం అమ్మాయి. ఈ సినిమా విజయనగరం బ్యాక్ డ్రాప్ లో ఉంటుంది. సత్యభామ వెరీ ప్లే ఫుల్, లవ్ బుల్, మిస్టీరియస్ గర్ల్. ఎలాంటి కష్టం వచ్చినా ధైర్యంతో నిలబడే అమ్మాయి. కథలో నాది వెరీ కీ రోల్.

మహా: ఇది మీ ఫస్ట్ సినిమా కదా..? ఇందులో మీరెదురుకున్న ఛాలెంజెస్ ఏమిటి?

మానస వారణాసి: ఫస్ట్ మూవీ ఎప్పుడూ ఛాలెంజ్ గానే వుంటుంది. సెట్స్ లో వాడే పదాలు, డైరెక్టర్ వాడే పదాలు, సినిమా లాంగ్వేజ్ వీటన్నిటినీ అన్ స్పాట్ నేర్చుకోవాలి. స్పాంటేనియస్ గా ఉండాలి. అలాగే సత్య భామ పల్లెటూరి అమ్మాయి. ఆ బాడీ లాంగ్వేజ్, స్లాంగ్ ని హోల్ చేసుకోవడం కూడా ఛాలెంజింగ్ గా అనిపించింది.

మహా: అశోక్ తో వర్కింగ్ ఎక్స్ పీరియన్స్ గురించి ?

మానస వారణాసి: అశోక్ వెరీ ప్రొఫెషనల్. సినిమా అంటే చాలా ఫ్యాషన్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందం ఇచ్చింది. సెట్స్ లో చాలా విషయాల్ని షేర్ చేసుకునేవారు. మహేష్ గారి దగ్గర నుంచి ఆయన నేర్చుకున్న విషయాలు చెప్పేవారు. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ వండర్ఫుల్ ఎక్స్‌పీరియన్స్.

మహా: ఈ కథలో మీకు నచ్చిన ఎలిమెంట్ ఏమిటి ?

మానస వారణాసి: ఈ కథ విన్న వెంటనే నా మైండ్ బ్లో అయింది. చాలా ఇంట్రెస్టింగ్ స్టోరీ ఇది. ఒక డెబ్యూ యాక్టర్ కి ఇలాంటి కథ, క్యారెక్టర్ రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. సత్యభామ క్యారెక్టర్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

మహా: మ్యూజిక్ గురించి మీరేం చెబుతారు.. ?

మానస వారణాసి: భీమ్స్ అందించిన మ్యూజిక్ చాలా బాగుంది. సినిమాని మ్యూజిక్ తో మరో లెవల్ కి తీసుకెళ్ళారు. ఇప్పటికే పాటలు సూపర్ హిట్ అయ్యాయి. బీమ్స్ చాలా పాషనెట్ కంపోజర్. చాలా బ్యూటీఫుల్ నెంబర్స్ కంపోజ్ చేశారు. ఇందులో మొత్తం నాలుగు పాటలు ఉన్నాయి. ఏమయిందే, బంగారం పాటలు నా ఫేవరేట్. నేను భరతనాట్యం నేర్చుకున్నాను.

మహా: ప్రొడక్షన్ హౌస్ గురించి ఏం చెబుతారు.. ?

బాలకృష్ణ గారు చాలా పాషనేట్ ప్రొడ్యూసర్. చాలా సపోర్ట్ చేశారు. ఆయన వలనే ఈ కథ ఇంత గ్రాండ్ గా వచ్చింది. ప్రొడక్షన్ హౌస్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

డిసెంబర్ 20న బచ్చల మల్లి విడుదల

సినిమా, మహా: ప్రముఖ హీరో అల్లరి నరేష్ యూనిక్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. క్రిస్మస్, న్యూ ఇయర్ సెలవుల బెనిఫిట్ ఉంటుంది కాబట్టి సినిమా థియేటర్లలోకి రావడానికి ఇది పర్ఫెక్ట్ టైం. రిలీజ్ డేట్ పోస్టర్ నరేష్ రగ్గడ్ న్యూ లుక్‌లో అందరి దృష్టిని ఆకర్షించింది. చెదిరిన జుట్టు, గుబురు గడ్డంతో, సిగరెట్ తాగుతూ నరేష్ ఇంటెన్స్ అవతార్ బాగుంది. ఫస్ట్ లుక్, బర్త్ డే స్పెషల్ గ్లింప్స్, ఫస్ట్ గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వచ్చే నెలలో సినిమా ప్రేక్షకులు ముందు వస్తుండటంతో మేకర్స్ నెక్స్ట్ ప్రమోషనల్ యాక్టివిటీస్ ని ప్రారంభిస్తారు. అమృత అయ్యర్ కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రానికి సీతారామం ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎమ్ నాథన్ డీవోపీగా పని చేస్తున్నారు.

కేసీఆర్ మూవీ విజయవంతం కావాలి
మాజీ మంత్రి హరీష్ రావు

సినిమా, మహా: రాకింగ్ రాకేష్ కథానాయకుడిగా నటిస్తున్న మూవీ 'కేశవ చంద్ర రమావత్' (కేసీఆర్), గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీకి గరుడవేగ అంజి దర్శకత్వం వహించారు. అన్నన్య కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. కాగా ఈ చిత్రం ఈనెల 22న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ ని గ్రాండ్ గా నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ.. 'నాకు సినిమాలతో పరిచయం తక్కువ. సినిమా వేడుకలకి వెళ్ళడం అరుదు. రాకేశ్ గురించి తెలుసుకున్న తర్వాత వేడుకకు రావాలనిపించింది. రాకేశ్ కి ఆశీర్వదించడం కోసం ఈ వేడుకకు వచ్చాను.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY N SREENIVAS RAO, PUBLISHED AT 1-9-18/4-1, RAMNAGAR X ROAD, HYDERABAD. PRINTED AT SRI MATHA PRINTERS,H NO 1-1-562/1,GANDHI NAGAR, HYDERABAD.
REGD NO : APTEL/2003/9316. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034

ANN తెలుగు

మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ | 20-11-2024 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM

09

ఉల్లం ఘనులు

ఇష్టానుసారంగా ఇసుక తోడేస్తున్న మాఫియా.. నిబంధనలు మరిచి అడ్డగోలు తవ్వకాలు

సొసైటీ ర్యాంపుల పేరున బినామీల దందా.. పట్టించుకోని అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మహా: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గత పది సంవత్సరాలుగా ఇసుక సహజ సంపద దోహతపడుతుంది. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నెలకొన్న ఇసుక ర్యాంపులు ఆర్థిక వనరులుగా మారాయి. అక్షయపాత్ర లాంటి ఇసుక సంపదను కొందరు గుత్తేదారులు దొడ్డిదారున తరలించుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలో చర్ల, పినపాక, మణుగూరు మండలాలు పెట్టింది పేరు. తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఆంధ్ర రాష్ట్రానికి కూడా ఇసుకను అందజేస్తున్నారు. ఇదంతా తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిఎస్ఎండిసి), మైనింగ్ శాఖల నిబంధనల మేరకే కొనసాగుతోంది. కానీ కొందరు బినామీ కాంట్రాక్టర్లు అధికారులకు అవినీతి మరకలను అంటగట్టి గుట్టు చప్పుడు కాకుండా దోచుకుపోతున్నట్లు సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ వ్యవహారం కొనసాగుతున్న బినామీ కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్ల మత్తులో అధికారులు జోగుతున్నారనే అపవాదులు లేకపోలేదు. ఇష్టానుసారంగా గోదావరి నదిని తవ్వేస్తూ ప్రకృతి విపత్తులకు ఆజ్యం పోస్తున్నారనే ఆరోపణలు ప్రకృతి ప్రేమికుల్లో వెల్లడవుతున్నాయి.

నిబంధనలు మరిచి అడ్డగోలు తవ్వకాలు..

ఒక ఇసుక ర్యాంపునకు అనుమతులు ఇవ్వాలంటే మైనింగ్, టీఎస్ఎండీసీ ఆదేశాల ప్రకారమే అనుమతులు ఇస్తారు. కాంట్రాక్ట్ పొందినవారు నిబంధనలకు అనుగుణంగా ఇసుక క్వారీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ కొందరు బినామీ కాంట్రాక్టర్లు సొసైటీ సభ్యులకు నయానో, భయానో ముట్టజెప్పి అడ్డగోలుగా గోదావరి నదిలో అనుమతులులేని యంత్రాల సహాయంతో తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం. దీంతో లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక సంపద దొంగల పాలవుతుందని తెలుస్తోంది. ఇసుక గుత్తేదారులు ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని వారి ఆగడాలకు ఎవరు అడ్డు చెప్పకుండా ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ఇసుక దందా కొనసాగిస్తున్నారని సమాచారం. అంతేకాక బినామీ కాంట్రాక్టర్లు ఒక బిల్లుపై అనేక లారీల ఇసుక రవాణా చేస్తూ జీరో దందా కొనసాగిస్తున్నట్లు అనేకసార్లు బయటపడింది. ఇదంతా అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

గ్రీన్ ట్రిబ్యునల్

ఆదేశాలు బేఖాతర్..

జీవ నదుల్లో భారీ యంత్ర పరికరాలతో ఇసుక తవ్వకాలు చేపట్ట రాదని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం నీడన ఆదేశాలు అడుగంటుతున్నాయి. భారీ యంత్రాలతో ఇసుకను అడ్డగోలుగా తోడేస్తూ బినామీ కాంట్రాక్టర్లు పిచ్చలవిడిగా అమ్ముకుంటున్నారు. గోదావరి గుండెల నుండి లోతుగా తోడేస్తూ భూగర్భ జలాలకు పెను ప్రమాదం కలిగిస్తున్నారు. గోదావరి నది ఒడ్డున ఉన్న ఇంటెక్ వెల్ వద్ద గోదావరి నీరు అందక పలు గ్రామాలకు వేసవికాలంలో నీరందని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటుపోయే ప్రమాదాలు ఉన్నాయని పలువురు పర్యావరణ ప్రేక్షకులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఇసుక దందా చేసే కాంట్రాక్టర్లు డబ్బుకే ప్రాధాన్యమిస్తున్నారు. సంబంధిత అధికారులు సైతం ఈ దుర్మార్గపు చర్యని అడ్డుకోకపోవడం దౌర్భాగ్యంగా మారింది.

బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, నవంబర్ 19, మహా: టేకులపల్లి నుంచి బోదు వెళ్లే మార్గంలో రేగుల తండా, దాసుతండా పరకు గత ఏడాది నుంచి నిలిచిన బీటి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. రహదారి నిర్మాణంతోపాటు డివైడర్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కనకయ్య తెలిపారు. ప్రస్తుతం గుంతలు పూడ్చే పనులు జరుగుతుండగా, అతి త్వరలోనే వీటిని నిర్మాణం చేపట్టనున్నట్లు పి. ఆర్ ఏఈ నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, సర్దార్, ఇస్లావత్ రెడ్యా నాయక్, శివాజీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



ఇల్లందు, నవంబర్ 19, మహా: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇందిరానగర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్, గోవింద్ సెంటర్ లోని ఇందిరాగాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఇందిరా గాంధీ దేశానికి అనేక సేవలు చేశారని కొనియాడారు. ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో పలు పర్యాయాలుగా దేశ ప్రధాన మంత్రి పదవిని చేపట్టి దేశ ప్రజలకు అద్భుతమైన పాలన అందించారని ఆమె సేవలను గుర్తుచేశారు. పేదరిక నిర్మూలనకు కృషి చేశారని, దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు ఇందిరా గాంధీ అన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ, 20 సూత్రాల కార్యక్రమం వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఇందిరా గాంధీ ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ దానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, వార రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కమల్ కుమార్ కోరి, సుదర్శన్ కోరి, జాఫర్, ఉల్లింగ సతీష్, పెండ్యాల రాజు, మాలోత్ రాజేష్, పందిళ్ళ వెంకటేశ్వర్లు, కౌశిక్, ఎర్రసంగి వెంకన్న, వచ్చా వెంకన్న, మహమ్మద్ అక్తర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు స్వరూప, మాజీ సర్పంచ్ పాయం స్వాతి, నిర్మల, కమలమ్మ, చెంచమ్మ, అనితమ్మ, వీరు, ఝాన్సీ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదం

సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్.. అదుపుతప్పి పల్టీ కొట్టిన వాహనం

కల్లూరు, నవంబర్ 19, మహా: సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడిపిన సంఘటనపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వాహనము అదుపు తప్పి పడిపోవడంతో ఇద్దరు మహిళలకు చేయి, కాలు విరిగిన సంఘటన సోమవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో కొర్లగూడెం గ్రామానికి చెందిన రోజువారి కూలీలు ప్రయాణిస్తున్న మినీ వ్యాను తల్లాడ మండలం నరసాపావు పేట వద్ద అదుపుతప్పి బోల్తా పడటంతో గాయపడిన క్షతగాత్రులను కల్లూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కొర్లగూడెం గ్రామానికి చెందిన 28 మంది దినసరి వ్యవసాయ కూలీలు ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామ రైతు భూమిలో పత్తి తీసి తిరిగి వస్తుండగా డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ తల్లాడ మండలం నరసాపావుపేట గ్రామంలో ఎదురుగా ఉన్న లారీ ఒకేసారి మార్కెట్ యార్డులోకి టర్న్ తీసుకోవడంతో లారీని తప్పించబోయి అదుపుతప్పి బోల్తాపడటంతో ప్రయాణిస్తున్న కూలీలకు తలలకు, చేతులకు, కాళ్లకు దెబ్బలు తగలడంతో కొంతమందికి తీవ్ర గాయాలు, మరో పదిమందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను కల్లూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వారికి వైద్య సేవలు అందిస్తున్నారు. కల్లూరులో స్కానింగ్ సదుపాయం లేకపోవడంతో క్షతగాత్రులను తిరువూరు తరలించారు. లారీకి ఢీకొనకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై తల్లాడ ఎస్సై కొండల రావు మాట్లాడుతూ గాయపడిన బాధితులు ఎవరైనా వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. గూడ్స్ వాహనంలో అంత మంది కూలీలను తీసుకెళ్ళటం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ప్రమాదాలు జరగకుండా నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని, వెంటనే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఇబ్రహీంపట్నం, నవంబర్ 19, మహా: ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్య సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి డాక్టర్లకు సూచించారు. మంగళవారం మహేశ్వరం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ముందుగా డయాలసిస్ సెంటర్, రిజిస్ట్రేషన్ సెంటర్, ఫార్మసీ సెంటర్, అవుట్ పేషెంట్ బ్లాక్, ప్రసూతి గదులు (ఇమ్యూనేషన్ సెంటర్), ఎక్స్ రే రూం, క్యాస్వాలిటీ సెంటర్లను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. డయాలసిస్ సెంటర్ లో ఉన్న రోగులను కలిసి వారికి ఆసుపత్రి సిబ్బంది సహకరిస్తున్నారా లేదా అనే కోణంలో పేషెంట్ ను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ సెంటర్ ఇంచార్జీ తో మాట్లాడుతూ రోజు వారిగా ఎంత మందికి డయాలసిస్ చేస్తున్నారు, వారంలో ఎన్ని సార్లు చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగుల అటెండర్లతో మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో వారికి ప్రభుత్వం చేపడుతున్న డయాలసిస్ సెంటర్లో వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగికి అన్ని విధాల సహకరించాలని, నెగిటీవ్ కోణంలో ఆలోచించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు రోగులకు ఆత్మ విశ్వాసం కల్పించాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని రిజిస్ట్రేషన్ పాయింట్ వద్ద అవుట్ పేషెంట్లను వారికి వచ్చిన వ్యాధుల గురించి అడిగి, రిజిస్ట్రేషన్ సెంటర్ లో ఉన్న ఉద్యోగి ప్రతి పేషెంట్ వివరాలను ప్రిస్క్రిప్షన్ లో పొందుపరిచే విధంగా ఉండాలని తెలిపారు. గర్భిణీల ఇమ్యూనేషన్ సెంటర్ ను పరిశీలిస్తూ గర్భిణిలకు అందిస్తున్న వైద్యం గూర్చి అడిగి, నెలలో ప్రసూతీలు జరిగే విధానం, ఎన్ని జరుగుతున్నాయని, ప్రతి నెలలో ఎంత మంది గర్భిణిలకు వైద్యసేవలు అందిస్తున్నారని గైనకాలజిస్టు డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎక్స్ రే విభాగంలో రిజిస్టర్ లో నమోదు చేస్తున్న విధానంను, ఇప్పటి వరకు ఎన్ని ఎక్స్ రేలు తీయడం జరిగిందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సెలవులో ఉన్న ఆసుపత్రి సూపరిటెండెంట్ తో కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ సిబ్బంది సెలవుల గురించి, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, డాక్టర్లకు, సిబ్బందికి రోస్టర్ ప్రకారం డ్యూటీలు వేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలు అందించాలని, రోగులకు కనీస అవసరాలను తీర్చే విధంగా ప్రణాళికా రూపొందించాలని ఆదేశించారు. వారంలో ఒక్క సారి ఆసుపత్రిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం లేకుండా గ్రామ పంచాయతీ కార్మికులతో సమన్వయం చేసుకోని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ ఆకస్మిక తనీఖీలో ఎమ్మార్వో సైదులు, ఎంపీడీఓ శైలజా రెడ్డి, ఎంఈఓ నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సకాలంలో

వైద్య సేవలు అందించాలి

వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో ఇవ్వాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయభాయి

ఖమ్మం సిటీ , నవంబర్ 19, మహా: రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఎంతైనా ఉందని వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయ భాయ్ అన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక వెంకటేశ్వర నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఫార్మసీ, ల్యాబ్ సేవలను పరిశీలించి, రోగులకు సరైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అంతేకాకుండా ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవం సందర్భంగా యాంటీబయోటిక్స్ అధిక వినియోగాన్ని నివారించే ప్రతిజ్ఞను రోగులతో చేయించారు. ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు ప్రైవేట్ ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా నడపడం ఆలోపతిక్ చట్టానికి విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే ముగ్గురు అధికారులను ఆసుపత్రులపై ఇన్వెక్షన్ల కోసం నియమించామని, నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో వైద్య సిబ్బందిని ఉద్దేశించి జిల్లా వైద్యాధికారులు ప్రసంగించారు. వ్యాధి నిరోధక టీకాలను పిల్లలకు, గర్భిణీలకు సకాలంలో అందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సేవలను ఈవిన్, ఏవిన్ యాప్‌లో ప్రతిరోజూ నమోదు చేయాలని సూచించారు. డబ్లూ హెచ్ ఓ శిక్షణా బృందం ద్వారా సిబ్బందికి అవసరమైన సమాచారం, శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందునాయక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామారావు, మహబూబాబాద్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్యత

ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

ములుగు జిల్లా ప్రతినిధి, మహా: జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రతీ చిన్న గ్రామం, తండాలు, గూడానికి లింకు రోడ్లను నిర్మిస్తున్నామని, ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అసనూయ (సీతక్క) అన్నారు. పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని అధికారులు, గుత్తేదారులకు మంత్రి సూచించారు. మంగళవారం ములుగు మండలంలో మంత్రి సీతక్క పర్యటించారు. రూ. 2.20 కోట్ల నిధులతో నిర్మిస్తున్న జాకారం నుంచి ఇంచెంచెర్వుపల్లి వరకు బీటీ రోడ్డు, రూ. 80 లక్షలతో నిర్మిస్తున్న వెంకటేశ్వర్ల పల్లె నుంచి మాడ లక్ష్మారెడ్డిపల్లె వరకు బీటీ రోడ్డు, రూ.80 లక్షలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి ఏసునగర్ వరకు బీటీ రోడ్డు, రూ.ఒక కోటి 20 లక్షల నిధులతో ఆర్ అండ్ బి రోడ్ నుంచి యాపలగడ్డ మీదుగా దేవనగర్ బీటీ రోడ్డు పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ (సీతక్క)మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.12 వేల కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని, ప్రభుత్వం లింకు రోడ్లపై అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. నూతనంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులనునాణ్యతలో రాజీపడితే లేదని, నాసిరకంగా పనులు చేస్తే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ అజయ్ కుమార్, డీపీవో దేవరాజ్, జిల్లా సంక్షేమ అధికారి శిరీష, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలు గ్రంథాలయాలు : మంత్రి సీతక్క

జిల్లా కేంద్రంలోని లైబ్రరీని త్వరలోనే మోడల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతామని, గ్రంథాలయాలు జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలని రాష్ట్ర మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అధ్యక్షతన జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రంథాలయాల్లో చదువుకొని ఉపాధ్యాయ కొలువులకు ఎంపికైన తొమ్మిది మందిని బానోత్ రవిచందర్, కలెక్టర్ దివాకర టీఎస్తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని గ్రంథాలయ ఉత్సవాలలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని, బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని కొనియాడారు. ప్రతి గ్రామంలో విద్యాలయంతో పాటు గ్రంథాలయం కూడా ఉండాలని, బడి ద్వారా మన బతుకులు, కుటుంబాల భవిష్యత్తు, దేశ భవిష్యత్తు నిర్మితం అవుతుందని, అదేవిధంగా గ్రంథాలయాల ద్వారా జ్ఞానం లభిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డీడబ్ల్యూ ఓ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 19, మహా: భారతదేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన నాయకురాలు, అమూల్యమైన సేవలందించిన తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ అని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె దేశానికి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షులు జమాల్ పూర్ శ్యామ్ లాల్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సొప్పరి రవికుమార్, సీనియర్ నాయకులు పెద్దగారి శ్రీకాంత్, పగడాల నాగేష్, ఎన్ను గోవర్ధన్ రెడ్డి, ఎంఆర్ఆర్ యువజన అధ్యక్షులు చింతపట్ల కిరణ్, యువ నాయకులు అయాన్, సోహెల్, ఎడిటర్ నాని, బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ఖమ్మం సిటీ, నవంబర్ 19, మహా: ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా ముగ్గుల పోటీలు, చైర్స్ పోటీలను హైస్కూల్ స్థాయి విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపాలిటీ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ పాతిమ జోహార్, జిల్లా పంచాయితీ ఆఫీసర్ అశాలతలు మాట్లాడుతూ.. ఆకాశంలో సగం మేము అనంత కోటి నక్షత్రంలో సగం అంటూ మహిళలు అనేక రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. మంచిగా చదువుకుని ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ కార్యదర్శి వి.అర్జున్ (ఎఫ్.ఏ.సి), గ్రంథాలయ యూనియన్ అధ్యక్షులు కె.వి.ఎస్.ఐ.ఎస్ రాజు, కార్యదర్శి ఎండీ ఇమామ్, ఆఫీస్ స్టాఫ్ భాస్కర్, కనకవల్లి, ఎస్ లలిత కుమారి, కె.రవి, బి.బాబు, విజయ కుమారి, రోజా, కిషోర్, సిహెచ్ శ్రీనివాస్, ఎం. రోహిత్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.